



# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : అవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 113 శుక్రవారం 21 - 08 - 2026 పేజీలు : 08 వెల : 4


# ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై స్టే ఎత్తివేతకు నిరాకరణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు
- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే ఉచితాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్య




**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 20 :** తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర ప్రాజెక్టుల కోసం నిర్బంధంగా భూములిచ్చిన బాధితులకు ఏళ్లకు ఏళ్లు పరిహారం చెల్లించకుండా బకాయిలు పెట్టడంపై కోర్టు నిలదీసింది. భూబాధితులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ చట్టబద్ధమైన బాధ్యత కాదా? అని ప్రశ్నించింది.అలాగే, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి చెల్లించలేక పోవడంతో వారు న్యాయం కోసం - మిగతా 2 లో

## క్రమశిక్షణా కమిటీల సిఫార్సుల మేరకు చర్యలు



- కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం
- పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు షోకాజ్ నోటీసు జారీ చేసిన మహేశ్ గౌడ్
- క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడి
- అందరూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచన

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 20 :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణే ప్రధానమని, ఎంతటి వారైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశా రు. సీఎం రేవంత్ రెడ్డిపై - మిగతా 2 లో



## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు
- రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 20 :** తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల పేరుతో బహిరంగంగా దందాలు, - మిగతా 2 లో


## చవక డ్రోన్లతో భయానక యుద్ధాలు.. ఇది ఆమోదయోగ్యం కాదు

- ఐక్యరాజ్యసమితి
- చవకైన డ్రోన్లతో యుద్ధ స్వరూపం భయానకంగా మారుతోందని ఐరాస ఆందోళన
- సాధారణ పౌరులు, సహాయక సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యం చేసుకుంటున్నారని వెల్లడి
- ఉక్రెయిన్, సూడాన్, గాజా వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందన్న ఐరాస



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 20 :** చవకగా లభించే ఆయుధ డ్రోన్లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయని, ఇది ఒక భయానక వాస్తవానికి (డిస్టోపియన్ రియాలిటీ) దారితీస్తోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డ్రోన్ల వల్ల సుదూర ప్రాంతాల నుంచి సాధారణ పౌరులు, మానవతావాద సిబ్బందిని - మిగతా 2 లో

## 'ఇకపై బుజ్జగింపు రాజకీయాలు పనిచేయవు'



- వందేమాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరిపై అమిత్ షా ఫైర్
- వందేమాతరం తొలి రెండు చరణాలనే ఆలపించాలని నిర్ణయించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ
- ఇది బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించిన అమిత్ షా
- కాంగ్రెస్ నిర్ణయాన్ని దేశ ప్రజలు వ్యతిరేకించాలని అమిత్ షా పిలుపు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 20 :** జాతీయ గీతం వందేమాతరం విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. వందేమాతరం తొలి రెండు చరణాలనే ఆలపించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆ పార్టీ మరోసారి బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఈ నిర్ణయం దేశ విభజనకు దోహదపడిన ఒక చారిత్రక తప్పిదాన్ని పునరావృతం చేయడమేనని ఆరోపించారు. గురువారం - మిగతా 2 లో

## భారీగా పెరిగిన అమెరికా అప్పు ప్రమాదంలో ఆర్థిక వ్యవస్థ

- రికార్డు స్థాయిలో 40 ట్రిలియన్ డాలర్లను దాటిన అమెరికా జాతీయ అప్పు
- ప్రతి ఐదు నెలలకు ఒక ట్రిలియన్ డాలర్ల చొప్పున పెరుగుతున్న భారం
- రక్షణ ఖర్చులు, సంక్షేమ పథకాలే అప్పులకు ప్రధాన కారణం
- దేశ ఆర్థిక మార్గం నిలకడలేనిదని నిపుణుల తీవ్ర హెచ్చరిక
- అభివృద్ధి చెందిన దేశాల్లో అమెరికా ఆర్థిక స్థితే అత్యంత బలహీనమని నివేదిక




**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 20 :** అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. దేశ జాతీయ అప్పు బుధవారం నాటికి 40 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ. 38.23లక్షల కోట్లు) రికార్డు స్థాయిని దాటింది. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని ఇది స్పష్టం చేస్తోంది. పెరుగుతున్న రక్షణ వ్యయాలు, సోషల్ సెక్యూరిటీ, మెడికేర్ వంటి సంక్షేమ పథకాలకు చేస్తున్న భారీ కేటాయింపులు, లోటు బడ్జెట్‌పై చెల్లిస్తున్న వడ్డీల కారణంగా అప్పుల భారం అనూహ్యంగా పెరిగిపోతోంది.అప్పులు పెరుగుతున్న వేగం ఆందోళన కలిగిస్తోంది. కేవలం ఐదు నెలల క్రితం మార్చిలో అమెరికా అప్పు 39 ట్రిలియన్ డాలర్లకు చేరగా, - మిగతా 2 లో


2 లో

## అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం'

- ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన
- సొంత దేశం సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ట్రంప్ ప్రయత్నమని ఆరోపణ
- అమెరికా అప్పు 40 ట్రిలియన్ డాలర్లకు చేరిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఈ విధానాలు అమెరికా ఓటమికే దారితీస్తాయని వ్యాఖ్య



## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ

- డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?
- చంద్రబాబుకు జగన్ సవాల్
- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 20 :** ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు - మిగతా 2 లో

### మూడు రాష్ట్రాలను కలుపుతూ

## కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్!



- సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన
- అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి
- దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 20 :** దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ - మిగతా 2 లో

## వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థికశక్తిగా ఎదగాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- తమిళనాడులో హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం
- ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిని ప్రస్తావించిన సీఎం చంద్రబాబు
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని వెల్లడి




**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 20 :** తమిళనాడులోని మామల్లపురం (మహాబలిపురం)లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళం సీఎం సతీశన్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, మిగిలిన ముఖ్యమంత్రులు కలుసుకున్నారు.ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాలు, కేటాయింపులు, ఇతర అంశాలపై చర్చించారు. ప్రధానంగా నీట్ వివాదం, కావేరి జలాలు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ అభ్యంతరాలను దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధిపై సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదనలు చేశారు. కేంద్రం-రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు.ఏపీ, కర్ణాటక, తమిళనాడును కుప్పం మీదుగా అనుసంధానించే బుల్లెట్ ట్రైన్ కారిడార్‌తో పాటు అమరావతి-బెంగళూరు-చెన్నై రవాణా వ్యవస్థకు చంద్రబాబు ప్రతిపాదన చేశారు. ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రైపోర్ట్‌లు, దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానం, యూనివర్సిటీలు-స్కిల్లింగ్ సంస్థల ఉమ్మడి కన్సార్టియం, విపత్తుల సమయంలో పరస్పర సహకారానికి మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి నుంచి కాశీ, - మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్ మ్యాప్‌ల సంబరం!

హోర్ముజ్ జలసంధిని 'చాలా త్వరలోనే' అమెరికా భూభాగంగా మారుస్తానని గతవారం ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పుడు ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులకు తెగబడొచ్చని కొందరు అనుమానించారు. తీరా మంగళవారం ఆయన చేసిందల్లా 'అమెరికా కొత్త భూభాగం' అని రాసివున్న హోర్ముజ్ జలసంధి మ్యాప్‌ను విడుదల చేయటమే. దీంతో ఇరాన్ దౌత్యవేత్తలు ప్రతిదాడికి దిగారు. కాలిఫోర్నియాను ఇరాన్ భూభాగంగా చూపుతూ ఇరాన్ కాన్సులేట్ ఒక చిత్రపటాన్ని విడుదల చేసింది. వేరే దేశాల భూభాగాలు డిమాండ్ చేయటం, వాటిని అమెరికా భౌగోళిక చిత్రపటాల్లో భాగంగా చూపటం ట్రంప్‌కు కొత్తేం కాదు. రెండోసారి అధికారంలోకొచ్చిన వెంటనే గ్రీన్‌లాండ్‌పై ఆయన కన్నుపడింది. అలాగే కెనడాను అమెరికాలో విలీనం చేసుకుని 51వ రాష్ట్రంగా మారుస్తామనీ, పనామా కాల్వ ఇకపై తమదేననీ, గాజాను 'సొంతం' చేసుకుంటామనీ కూడా పలుమార్లు చెప్పారు. అందుకు సంబంధించి ఒక వీడియో రూపొందించి విడుదల చేశారు. వెనిజులా మ్యాప్‌లో అమెరికా జెండాను సూచించే రంగులు నింపారు. అలాగే ఇకపై గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఈ ప్రాంతం మెక్సికోకు పశ్చిమ, దక్షిణ దిశల్లో, అమెరికాకు ఉత్తరంవైపు, క్యూబాకు ఆగ్నేయంవైపు ఉంది. పేరు మార్చినా ప్రాదేశిక జల పరిధులేమీ మారడంలేదు గనుక మెక్సికో, క్యూబాలు ఈ విషయంలో మౌనంగా ఉండిపోయాయి. ఇక పర్షియన్ గల్ఫ్ పేరును గల్ఫ్ ఆఫ్ అరేబియాగా మారుస్తామని తొలి ఏలుబడిలో 2017లో ప్రకటించారు. దాంతో అప్పటి ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ జాగ్రఫీ చదువుకోమని ట్రంప్‌కు సలహా ఇచ్చారు. నిరుడు మే నెలలో సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ పర్యటనకెళ్లే ముందు పేరు మార్పు ఉంటుందని ప్రకటించారు. అటు తర్వాత ఎందుకో దాని జోలికి పోలేదు. ఈ 'భౌగోళిక చిత్రపట దురాక్రమణల్ని' చూసి జనం కాలక్షేపానికి నవ్వుకోవచ్చు. ట్రంప్ ప్రదర్శిస్తున్న అమాయకత్వమో, అజ్ఞానమో చూసి జాలిపడే వారూ ఉండొచ్చు. కానీ అగ్ర రాజ్యాల చరిత్ర తెలిసినవారు దాన్నంత తేలిగ్గా వదిలేయరు. ఒక విశాల పాలస్తీనా భూభాగంలోకి కొన్ని దశాబ్దాల్లో భారీయెత్తున యూదుల్ని తరలించి, అక్కడ నరమేధాలకు పాల్పడి ఇజ్రాయెల్‌ను సృష్టించి, అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదాన్ని 'రాబట్టిన' చరిత్ర ఆ దేశాలది. కనుక ఇప్పుడు ఉబుసుపోక మాట్లాడే మాటల్లో వేరే అర్థాలు ఉండొచ్చన్న అనుమానాలు రావటం సహజం. రాజకీయావతారం ఎత్తి దాదాపు పదిహేనేళ్లవుతున్నా పూర్వాశ్రమంలో నిర్వహించిన రియలెస్టేట్ వ్యాపార ప్రభావంనుంచి ట్రంప్ బయటపడలేకపోతున్నారన్నది వాస్తవం. రియలెస్టేట్ యజమాని మాదిరే ఆయన భూదాహంతో అల్లాడిపోతున్నారు. 'మళ్లీ అమెరికాను ఉన్నతంగా చేద్దాం' అనే నినాదం సారాంశం ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ప్రాంతాలను అమెరికాలో విలీనం చేసుకోవటమేనన్న సందేశాన్ని ట్రంప్ పంపుతున్నారు. అందుకే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్ సందర్శనకెళ్లినప్పుడు డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ల నుంచి తీవ్ర నిరసనలు ఎదురయ్యాయి. దాంతో చేసేదిలేక ఆమె మధ్యలోనే ఆ పర్యటనను విరమించుకుని వెనక్కిపోవాల్సి వచ్చింది. జనం భావోద్వేగాలు రెచ్చగొట్టి అధికారంలోకొచ్చినవారు వాటిపైనే మనుగడ సాగించాలనుకోవటం సహజం. అలాగైతేనే వారి వైఫల్యాలు మరుగునపడతాయి మరి. ఈ బాపతు నేతలు అందరి దృష్టి తమపైనే ఉండాలన్న తపనతో వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుంటారు. ట్రంప్ దీనికి భూదాహాన్ని కూడా చేర్చారు. ఈ భౌగోళిక చిత్రపటాల్ని చూసిన 'మాగా' జనం నిజంగానే ట్రంప్ వాటిని జయించుకొస్తారన్న భ్రమల్లో ఉంటారు. ఒకపక్క అరేబియా సముద్రంలో లంగరేసిన విమానవాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌లో దుర్భర పరిస్థితులున్నాయనీ, కొందరు ఆత్మహత్యా యత్నం కూడా చేశారనీ వార్తలొస్తున్నాయి. అందులో పనిచేసే రక్షణ సిబ్బందిని వెనక్కు పిలిపించాలని వారి కుటుంబాలనుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. అందుకే చవకబారు చిత్రపట వివాదాలు కట్టిపెట్టి ఇరాన్‌తో సంధికి ప్రయత్నించడం అమెరికా శ్రేయస్సుకు, రాజకీయంగా ట్రంప్‌కు మంచిది.

## వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థికశక్తిగా ఎదగాలి

మొదటిపేజీ తరువాయి - అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతమని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థికశక్తిగా ఎదగాలని చెప్పారు. ఏపీకి సంబంధించిన విభజన సమస్యలను వేగంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి, విశాఖ--విజయవాడ మెట్రో, దుగరాజుపట్నం పోర్టు, రిఫైనరీ, కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కేంద్ర సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి--కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించి తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. గంగా--కావేరి అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళికతో పాటు కాలపరిమితి కలిగిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కోరారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది సీఎంలు ప్రశంసించారు. ఒక సీనియర్ నాయకుడిగా ఆయన విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధిపై మాట్లాడారని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కొనియాడారు.

## భారీగా పెరిగిన అమెరికా అప్పు.. ప్రమాదంలో ఆర్థిక వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి - అంతకుముందు ఐదు నెలల క్రితం అక్టోబర్‌లో 38 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. అంటే, ప్రతి ఐదు నెలలకు ఒక ట్రిలియన్ డాలర్ల చొప్పున అప్పు పెరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ట్రంప్ ప్రభుత్వం ఒకవైపు ఆరు నెలలుగా ఇరాన్‌తో చేస్తున్న యుద్ధానికి రక్షణ వ్యయాన్ని పెంచుతూ, మరోవైపు గ్యాస్, నిత్యావసరాల ధరలను తగ్గించేందుకు ప్రయత్నించడం వంటి విభిన్న ప్రాధాన్యతలు కూడా ఈ పరిస్థితికి కారణంగా నిలుస్తున్నాయి. అయితే, వ్యర్థ ఖర్చులను తగ్గించి, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం ద్వారా అప్పు-జీడీపీ నిష్పత్తిని సరైన మార్గంలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వైట్ హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ తెలిపారు. మరోవైపు, పెరుగుతున్న అప్పుల ప్రభావం ఇప్పటికే అమెరికన్ల జీవితాలపై పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు పెరగడం, వ్యాపార సంస్థల పెట్టుబడులు తగ్గడంతో వేతనాలు క్షీణించడం, వస్తు సేవల ధరలు పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. "ప్రస్తుత ఆర్థిక మార్గం ఏమాత్రం నిలకడలేనిది. కృత్రిమ మేధ (ఏఐ) సృష్టించే అంతరాయాలు, ఆర్థిక మాంద్యం, ప్రపంచ యుద్ధం వంటి ఏదైనా ఊహించని ఘటన జరిగితే, ఈ సవాలు పూర్తిస్థాయి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది" అని బైపార్టిసన్ పాలసీ సెంటర్ ప్రెసిడెంట్ మార్గరెట్ స్పెల్లింగ్స్ హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికా రుణ పరిమితి 41.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిమితికి 2027 నాటికి చేరుకునే అవకాశం ఉందని, అప్పుడు కాంగ్రెస్ దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో అమెరికా ఆర్థిక పరిస్థితే అత్యంత బలహీనంగా ఉందని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) ఇటీవలి విశ్లేషణలో పేర్కొనడం గమనార్హం.

## అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం'

మొదటిపేజీ తరువాయి - అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆర్థిక హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా చర్యలను ఆర్థిక ఉగ్రవాదంగా అభివర్ణించిన ఇరాన్, ఇవి ఆ దేశ పతనానికే దారితీస్తాయని హెచ్చరించింది. ఇరాన్‌పై ట్రంప్ ప్రకటించిన ఆర్థిక యుద్ధాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఆ దేశ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఇరాన్ అధికారులు ఆరోపించారు. భారీగా పెరిగిన అప్పులు, వడ్డీల భారం వంటి సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకే ట్రంప్ ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించారు. అమెరికా సాగిస్తున్న 'ఆర్థిక ఉగ్రవాదం' ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, వివిధ దేశాల సార్వభౌమాధికారానికి పెను ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. అమెరికా అప్పులు సుమారు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని గుర్తు చేస్తూ, ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ఆ దేశ రుణభారాన్ని మరింత పెంచుతాయని విమర్శించారు. ఇరాన్‌కు సహకరించే దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఇరాన్‌ను ఒంటరిని చేసి ఓడించేందుకు మిత్రదేశాలన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాలను సమకూర్చుకోకూడదని స్పష్టం చేశారు. అయితే, ఇటువంటి విఫల విధానాల వల్ల అమెరికాకు మరిన్ని పరాజయాలు తప్పవని ఇరాన్ దీటుగా సమాధానమిచ్చింది.

## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి - కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాధనాన్ని ఈ విధంగా వాడటానికి బదులు భూబాధితులకు సకాలంలో పరిహారం ఇచ్చి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే అసలు ఇటువంటి పథకాల అవసరమే ప్రజలకు ఉండదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాట పట్టించి, ఆ ఆదాయంతో సంక్షేమం చేపట్టవచ్చని సూచిస్తూ, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్!

మొదటిపేజీ తరువాయి - హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామి కంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమావేశంలో, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చంద్రబాబు మరో ముఖ్యమైన సూచన చేశారు. దక్షిణాదిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం వంటి వాటిని.. ఉత్తర భారతదేశంలోని వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది దేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను 30-35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలన్న జాతీయ లక్ష్యంలో దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్లు, తమిళనాడు 2.6 ట్రిలియన్ డాలర్లు, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే లక్ష్యాలు నిర్దేశించుకు న్నాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ఆయన వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.



## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ

మొదటిపేజీ తరువాయి -

ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షలో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## 'ఇకపై బుజ్జగింపు రాజకీయాలు పనిచేయవు'

మొదటిపేజీ తరువాయి - ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.' కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం ఒక అనూహ్యమైన, దేశ వ్యతిరేక నిర్ణయం తీసుకుంది. వందేమాతరం గీతంలోని కేవలం రెండు చరణాలే పాడాలని వారు నిర్ణయించారు. ఇది 1937లో ముస్లింలను బుజ్జగించడం కోసం వందేమాతరం గేయాన్ని రెండుగా విడగొట్టి దేశ విభజనకు పునాది వేసిందనే విషయాన్ని నేను గుర్తు చేయాలని అనుకుంటున్నా. అప్పటి నుంచే ద్విజాతి సిద్ధాంతం బలపడింది. అదే చివరికి దేశ విభజనకు దారితీసింది. దీంతో పాకిస్థాన్ ఉద్భవించింది. ప్రస్తుతం మోదీ సర్కార్ కాంగ్రెస్ చేసిన ఆ చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దింది. వందేమాతర గేయాన్ని పూర్తిగా ఆలపించడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతడం చేయడానికి ప్రయత్నించింది. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో దీనిని పూర్తిగా ఆలపించాలన్న నిర్ణయానికి చట్టరూపంలోకి తీసుకొచ్చారు' అని అమిత్ షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విస్మరించాలని నిర్ణయించుకుందని అమిత్ షా విమర్శించారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం వారి తీవ్ర బుజ్జగింపు రాజకీయ విధానాన్ని ధ్రువీకరిస్తోందని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారు వందేమాతరాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీని మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' అంటూ ప్రాణత్యాగం చేసిన లక్షలాది మంది వీరులను కాంగ్రెస్ అవమానిస్తోందని విమర్శించారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దాని ప్రాధాన్యతను ప్రజలకు గుర్తు చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం విచారకరమని అమిత్ షా వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయంపై గళం విప్పాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్న సమయంలో బుజ్జగింపు రాజకీయాలను ప్రజలు అంగీకరించరని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజల్లోకి వెళ్లి దీనిపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ 1937 నాటి తమ పార్టీ తీర్మానాన్ని ఆమోదించి పార్లమెంట్ చట్టాన్ని తిరస్కరిస్తోంది. దేశంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహించడం తనకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. ఒకసారి వందేమాతరాన్ని రెండుగా విడగొట్టినందుకు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి తప్పు జరగ కుండా చేసేందుకు దేశ ప్రజలు ఏకం కావాలని, కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా గళం విప్పాలని పిలుపునిచ్చారు. బుజ్జగింపు రాజకీయాలు ఇక పనిచేయవు అని మనమంతా చాటిచెప్పాలని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలకు అనుగు ణంగానే ఈ విధానాన్ని కొనసాగిస్తున్నామని పార్టీ వెల్లడించింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు నుంచే వందేమాతరం అంశంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మాట్లాడుకుంటున్నారని బీజేపీ ఆరోపించింది. దీనిపై కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.

### చవక డ్రోన్లతో భయానక యుద్ధాలు.. ఇది ఆమోదయోగ్యం కాదు

మొదటిపేజీ తరువాయి - ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకునే ప్రమాదం పెరిగిపోయిందని ఐరాస సహాయ విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు. ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఉక్రెయిన్ నుంచి ఆయన మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ యుద్ధాల పరిధిని విస్తరింపజేస్తూ, దాడులకు పాల్పడేవారిలో జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని అన్నారు. దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 1,000 మంది సహాయక సిబ్బంది మరణించడం లేదా గాయపడటం జరిగిందని, ఈ హింసను తాము ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఇటీవల దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్‌లో పర్యటించిన ఫ్లెచర్, అక్కడి పరిస్థితిని వివరించారు. సాధారణ పౌరులపై డ్రోన్ దాడులకు ఖేర్సన్ కేంద్రంగా మారిందన్నారు. ఉక్రెయిన్, సోమాలియా, సూడాన్, గాజా, లెబనాన్ వంటి దేశాల్లో ఈ భయానక భవిష్యత్తు ఇప్పటికే రోజువారీ వాస్తవంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖేర్సన్‌లోని ఒక ఆసుపత్రిపై కేవలం 300 డాలర్ల విలువైన డ్రోన్‌తో దాడి చేసి తీవ్ర నష్టం కలిగించారని, ఇది చవకైన ఆయుధాల లభ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. అక్కడ ఆసుపత్రి వార్డులను రక్షణ కోసం భూగర్భంలోకి తరలిస్తున్నారని తెలిపారు. దాడులు చేసే వారికి శిక్ష పడదనే ధీమా పెరిగిపోతోందని, దాడి చేసే ముందు డ్రోన్ ఆపరేటర్లు తమ లక్ష్యాలను స్పష్టంగా చూసే అవకాశం ఉంటుందని ఫ్లెచర్ వివరించారు. "మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే వ్యక్తిని లేదా ఆహారం పంపిణీ చేసే సహాయక కార్యకర్తను చంపే ముందు, వారు డ్రోన్‌తో స్పష్టంగా చూసి దాడి చేస్తున్నారు" అని ఆయన అన్నారు. టెక్నాలజీ మానవత్వాన్ని, జవాబుదారీతనాన్ని అధిగమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఫ్లెచర్ అన్నారు. డ్రోన్లను తయారుచేస్తున్న, సరఫరా చేస్తున్న కంపెనీలు, ప్రభుత్వాలు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేవలం ఆందోళన వ్యక్తం చేస్తే సరిపోదని, తక్షణ చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.

### క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు

మొదటిపేజీ తరువాయి - కొండా సుస్మిత (మంత్రి కొండా సురేఖ కుమార్తె), కాంగ్రెస్ ఎమ్మెల్యేపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండా సుస్మిత వ్యవహారంలో ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరామని తెలిపారు. వారు ఇచ్చే వివరణ ఆధారంగా క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎవరికి వారు తమకు తామే అభ్యర్థులుగా ప్రకటించుకోవడం సరికాదని చురకలంటించారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుకు స్పష్టమైన నియమావళి, ఎన్నికల కమిటీలు ఉంటాయని, అందరూ పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. 22ఏ భూముల వ్యవహారంలో కింది స్థాయిలో జరిగిన పొరపాటుపై ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ విషయం తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.




## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

మొదటిపేజీ తరువాయి - వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



## మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీపై హత్యాయత్నం కేసు


**వ్యాపారి నుంచి రూ. 10 కోట్లు డిమాండ్ చేసినట్టు ఆరోపణ**

**డబ్బు ఇవ్వలేదని దాడి చేశారని బాధితుడి ఫిర్యాదు**

**సుమంత్‌తో పాటు మరో ఐదుగురిపై హత్యాయత్నం కేసు నమోదు**

**కేసును జూబ్లీహిల్స్ పోలీసులకు బదిలీ చేసిన అధికారులు**

తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) సుమంత్‌పై తీవ్ర అభియోగాలతో కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి రూ. 10 కోట్లు డిమాండ్ చేశారని, ఆ నగదు ఇచ్చేందుకు నిరాకరించడంతో దాడికి పాల్పడ్డారన్న ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుమంత్‌తో పాటు మరో ఐదుగురిని నిందితులుగా చేర్చారు. సుమంత్ నుంచి తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ ఓ వ్యాపారి పోలీసులను ఆశ్రయించారు. తనను రూ. 10 కోట్లు డిమాండ్ చేశారని, ఆ మొత్తం చెల్లించడానికి నిరాకరించడంతో తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా తొలుత మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం, ఘటన జరిగిన ప్రాంతం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో ఈ కేసును అక్కడికి బదిలీ చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీసులు సుమంత్‌తో పాటు మరో ఐదుగురిపై హత్యాయత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 20 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలోని కునవరం రోడ్‌లోని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... భారతదేశ ఆధునిక నిర్మాణానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు, యువతకు అవకాశాల కల్పన, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ గారి సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశానికి ఎన్నో సేవలు అందించిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయాలు, దేశాభివృద్ధి కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, యువత అభ్యున్నతి, దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, కురిచేటి శ్రీను, బండారు నాగేశ్వరరావు, చాట్ల రవి, హనుమంతరావు, అందుర్తి క్రాంతి కుమార్, భూక్య సుశీల, కారం దుర్గారావు, తాటి ఉదయ్, ఒగ్గె రమణ, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై బీజేపీ ఫోకస్

### సర్ రెండవ దశ కార్యశాల విజయవంతం



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 20 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలోని బీజేపీ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)రెండవ దశ కార్యశాలను భద్రాచలం అసెంబ్లీ సర్, కన్వీనర్ కుంజా సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, కుంజా ధర్మా జిల్లా ప్రధాన కార్యదర్శి డా. జాటోత్ వెంకన్న నాయక్ జిల్లా సర్ కన్వీనర్ జుజ్జూరు మోహనకృష్ణ పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హులు, డూప్లికేట్ నమోదులు మరియు ఇతర తప్పులను గుర్తించి సరిచేయడం ఎంతో ముఖ్యమని అన్నారు.సర్, రెండవ దశలో బూత్ స్థాయి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా పరిశీలనను బాధ్యతగా చేపట్టి, ప్రతి బూత్‌లో సమగ్రంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.నూతన ముసాయిదా ఓటరు జాబితాల పంపిణీ అనంతరం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల బీజేపీ అధ్యక్షులకు నూతన ముసాయిదా ఓటరు జాబితాలను, పంపిణీ చేశారు.సర్, రెండవ దశలో చేపట్టాల్సిన కార్యాచరణ, బూత్ స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఓటరు జాబితా పరిశీలన మరియు సంస్థాగత బాధ్యతలపై కూడా ఈ కార్యశాలలో చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూర్గంపాడు లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు







**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 20 (వార్త వేకువ) :** మన భారతదేశ సాంకేతికతకు ఆధునిక పునాదులు వేసి, దేశంలోనే అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘనుడు, అణగారిన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింపుతూ తన తుదిశ్వాస వరకు దేశ అభివృద్ధి, సంక్షేమంకోసమే బ్రతుకుతూ తన ప్రాణాలనుసైతం విడిచినమహానేత మాజీ ప్రధాని, "భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి" సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆయా మండల పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఆ మహనీయుని చిత్రపటానికి నేడు పూలమాలలు వేసి ఆత్మీయ నివాళులు అర్పించి, వారి స్ఫూర్తిని, పోరాట కీర్తిని కొనిఆడారు . తరువాత హాస్పిటల్ కి వెళ్లి రోగులకు పండ్లు ఫలాలు అందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వారాల వేణు బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్, సారపాక, లక్ష్మీపురం గ్రామపంచాయతీల సర్పంచ్'లు,జిల్లా పార్టీ కార్యవర్గసభ్యులు, భద్రాద్రి జిల్లా లీగల్ సెల్ , ప్రజా ప్రతినిధులు ,మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, విభాగ పెద్దలు, మైనార్టీ ప్రతినిధులు, పార్టీ యువజన శ్రేణులు,పార్టీ సోషల్ మీడియా సభ్యులు పలు విభాగాల ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్సైకి సర్పంచ్ సన్మానం



**కడ్తాల్ ఆగస్టు 20 (వార్త వేకువ) :** కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ బదిలీ ఆయన సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ నాయకులతో కలిసి గురువారం వరప్రసాద్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన వరప్రసాద్ సేవలు ప్రశంసనీయమని పేరొన్నారు. పోలీసు శాఖలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టే ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందిన వరప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కాపు యాదయ్య, నాయకులు రాములు, శ్రీశైలం యాదవ్, రామస్వామి, సాయికుమార్, తదితరులున్నారు.

## తన జన్మదినాన ట్రస్టు ద్వారా బారి విరాళం అందజేసిన దశరథ్ నాయక్





**కడ్తాల్ ఆగస్టు 20(వార్త వేకువ) :** తన జన్మదినాన్ని ఆడంబరాలకు దూరంగా, సమాజ సేవకు అంకితం చేస్తూ ఆయన తీసుకున్న నిర్ణయం పై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. జన్మదినాన చాటుకున్న పుత్రప్రేమ, భక్తిభావం ఆలయాల అభివృద్ధికి రూ. 12 లక్షలు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఆడంబరాల పుట్టినరోజు వేడుకలకు స్వస్తి పలికి కడుపున పుట్టిన కొడుకు జ్ఞాపకాలను పదిలం చేస్తూ, దైవకార్యానికి భారీ విరాళం ప్రకటించి నిఖార్సైన మానవత్వాన్ని చాటుకున్నారు కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు అత్యంత భావోద్వేగభరిత వాతావరణంలో, సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా జరిగాయి. తన దివంగత కుమారుడు రాధాకృష్ణ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కడ్తాల్ మండలంలోని వివిధ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల కోసం ఆయన ఏకంగా 12 లక్షల రూపాయల భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, ఆ మొత్తాన్ని దేవాలయాల ప్రతినిధులకు అందించారు.

### కొడుకు జ్ఞాపకార్థం ఆధ్యాత్మిక సేవలో

పుత్రశోకాన్ని గుండెల్లో దాచుకుని, ఆ రాధాకృష్ణ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలనే సంకల్పంతో దశరథ్ నాయక్ ఈ ట్రస్ట్‌ను స్థాపించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పురాతన, ప్రముఖ దేవాలయాల మౌలిక వసతుల కల్పనకు, ధూపదీప నైవేద్యాలకు ఈ 12 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. ఒక ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజల్లో ఉండే దశరథ్ నాయక్, ఈరోజు దైవకార్యానికి ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం ఆయనకున్న భక్తిశ్రద్ధలకు, సేవా నిరతికి నిదర్శనమని స్థానికులు కొనియాడారు.

### శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు -- తరలివచ్చిన అభిమానులు

దశరథ్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే కడ్తాల్ మండల కేంద్రానికి అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం లతో పాటు పలువురు ముఖ్య నేతలు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దశరథ్ నాయక్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లా లని, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల జల్లు పుట్టినరోజు నాడు కేకులు కట్ చేయడం, దండలు వేయించుకోవడమే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా, భగవంతుని ఆలయాల రూపురేఖలు మార్చేలా 12 లక్షల విరాళం ఇచ్చిన దశరథ్ నాయక్ పెద్ద మనసును భక్తులు, అర్చకులు, గ్రామస్తులు ముక్తకంఠంతోఅభినందిస్తున్నారు. ఈ నిధులతో మండలంలోని ఆలయాలకు పూర్వవైభవం రానుందని ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు మాజీ చైర్మన్లు మాజీ ఎంపీపీలు మాజీ వైస్ ఎంపీపీలు సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ఉపసర్పంచ్లు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దశరథ్ నాయక్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం



**కల్వకుర్తి మండలం ఆగస్టు 20(వార్త వేకువ) :** ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు అన్నారు. గురువారం వాసవి క్లబ్ కల్వకుర్తి, వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా జరిగి ఆపద సమయంలో రక్తం కోసం ఎంతోమంది ఎదురు చూస్తుంటారని కొన్నిసార్లు రక్తం దొరకక ప్రాణాలు సైతం కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయం అని ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో ప్రతినిత్యం జరుగుతున్న సంఘటనలు ఎన్నో ఉంటాయని అవి అనుకోకుండా జరుగుతున్నాయని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ఊపిరి పోయడం ఎంతో మేలు చేస్తుందని జూలూరు రమేష్ బాబు చెప్పారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కల్మీచర్ల రమేష్ మాట్లాడుతూ జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో 55 మంది రక్తదానం చేశారని రక్త దాతలు అందరికీ సర్టిఫికెట్ లు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐ ఈ సి ఆఫీసర్ కల్వ హరికృష్ణ, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, డిస్టిక్ ఆఫీసర్స్ గుగ్గిల శంకర్, జూలూరు సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, కార్యదర్శి గోవింద్ సంతోష్, గోవిందు మౌనిక, మాచిపెద్ది రవికుమార్, మాచి పెద్ది కల్పన వాసవి క్లబ్ సభ్యులు, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లింగరావుపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**తలకొండపల్లి ఆగస్టు 20( వార్త వేకువ ) :** తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులతో కలిసి కాసు శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతిక విప్లవాన్ని అందించి యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. నేడు ప్రతి చేతిలో సెల్ ఫోన్, ప్రతి ఇంట్లో కంప్యూటర్ ఉండటానికి రాజీవ్ గాంధీ గారే కారణమని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాలైన పేదల సంక్షేమం, యువత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి డప్పు రఘురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, డేవిడ్, రేణు రెడ్డి, ఆవంచ నర్సింహారెడ్డి, జగ్గారెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతయ్య, పబ్బకి వెంకటయ్య, ఎండి ఆరిఫ్ రాఘవేందర్ గౌడ్, రాజేందర్ నాయక్, శ్రీను, రాములు, ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం చేయండి

**చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తెలిసి ఉండేలా ఉపాధ్యాయుల కృషి చేయాలి**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 20 (వార్త వేకువ) :** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు బూర్గంపాడు మండలంలోని ఉప్పు శాఖ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రాజీవ్ నగర్ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియల లోని అంశాలు, గుణకారాలు, బాగాహారాలు పిల్లలు అడిగిన వెంటనే చెప్పడంతో ఆయన సంతృప్తి



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు ప్రవేశపెట్టడంతో జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఉద్దీపకం వర్క్ బుక్ - 3లో పిల్లలు సులభంగా అర్థం చేసుకొని వర్క్ బుక్ రాసే విధంగా ఎక్కువ శాతం కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన జనరల్ అంశాలు చేర్చడం జరిగిందని, మహనీయుల జీవిత చరిత్ర, వ్యాసాలు, టెక్నికల్ కు సంబంధించిన కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్ రోబోటిక్స్, ఇండియాకు సంబంధించిన కల్చర్, రైతులు పంటలు పండించే విధానం, అధికారుల యొక్క పేర్లు తెలిసే విధంగా చాప్టర్ తో పాటు ఓఎంఆర్ సీట్ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వారికి బోధించుకుంటూనే ఓఎంఆర్ షీట్ పిల్లలు స్వతగా రాసేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి శ్రీమతి శ్రీదేవి, హెచ్ఎం ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లప్పుడే మా ఊరు గుర్తొస్తుందా..?

**ఇసుక లారీలు, ట్రాక్టర్లు దెబ్బకు మాయం అవుతున్న సోంపల్లి--మొరంపల్లి బంజర్ ఆర్అండ్‌బీ రోడ్డు**

**కూలీలకు కష్టాలు... విద్యార్థులకు అవస్థలు...**

**ప్రజాప్రతినిధుల మౌనంపై మండిపడుతున్న గ్రామస్తులు**

**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 20 (వార్త వేకువ) :** ఒకప్పుడు తారు మెరుపులతో కనిపించిన రహదారి, నేడు ఇసుక లారీల చక్రాల కింద నలిగి మట్టి దారిగా మారింది.ఇది ఏ మారుమూల గిరిజన ప్రాంతం కాదు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సోంపల్లి--మొరంపల్లి బంజర్ ఆర్అండ్‌బీ రహదారి దుస్థితి.ప్రతిరోజూ వందల సంఖ్యలో ఇసుక లారీలు, ట్రాక్టర్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది.తారు పొరలు ఊడిపోయి,గుంతలు ఏర్పడి, దుమ్ము, మట్టి పేరుకుపోవడంతో ప్రయాణం నరకయాతనగా మారింది.రహదారిపై నడవాలన్నా, ద్విచక్ర వాహనంపై వెళ్లాలన్నా ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.రోజూ కూలి పనులకు వెళ్లే కార్మికులు సమయానికి పనులకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలలకు వెళ్లే చిన్నారులు దుమ్ము, బురద మధ్య ప్రయాణించాల్సి వస్తోంది.వర్షం వస్తే రోడ్డు బురదమయంగా మారి జారిపడే ప్రమాదం,



ఎండాకాలంలో దుమ్ముతో శ్వాస తీసుకోవడమే కష్టంగా మారుతోందని గ్రామస్తులు వాపోతున్నారు." ఎన్నికల సమయంలో మాత్రమే మా ఊరు గుర్తొస్తుంది, ఓట్లు అడిగే వరకు మాత్రమే నాయకులు వస్తారు.ఎన్నికలు ముగిసిన తర్వాత మా సమస్యలను పట్టించుకునే వారే లేరు" అంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని వారు చెబుతున్నారు.ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా, అదే రవాణాతో ధ్వంసమైన రహదారిని పునరుద్ధరించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజల ప్రాణాల కంటే ఇసుక లారీలకే ప్రాధాన్యం ఇస్తున్నారా అని నిలదీస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఆర్అండ్‌బీ శాఖ, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సోంపల్లి--మొరంపల్లి బంజర్ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్లు అభివృద్ధికి ప్రతీక.కానీ మా గ్రామంలో రోడ్డు రోజురోజుకూ కనుమరుగవుతోంది.ఈ నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు అని సోంపల్లి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
శుక్రవారం 21 - 08 - 2026

# చెత్త కుప్పలు లేని నగరాన్ని నిర్మిద్దాం

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు**

**36 జీవీపీలకు సరికొత్త రూపాంతరం**

**50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా**



**కర్నూలు :** గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జీవీపీ) లేని పరిశుభ్రమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్, గాంధీనగర్, రోజా స్ట్రీట్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వాటిని సుందరంగా తీర్చిదిద్దే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర పరిధిలో 135 జీవీపీలను గుర్తించగా, ఇప్పటికే 36 జీవీపీలను శుభ్రపరిచి గ్రీనరీ, మొక్కలు, బెంచీలు ఏర్పాటు చేసి సరికొత్త రూపాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, జీవీపీలు తిరిగి చెత్త కుప్పలుగా మారకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మిగిలిన జీవీపీల్లో దశలవారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై నిఘా ఉంచి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని సూచించారు. జీవీపీలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. నగరంలో సుమారు 1,55,914 గృహాలు ఉండగా, ఇంటింటి చెత్త సేకరణ కోసం 1,194 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు అందుబాటులో ఉన్నారని, పారిశుద్ధ్య పనుల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి,అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కిందపడి యువకుడు మృతి



**వెల్దుర్తి :** ఇంట్లో పిల్లలతో ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కిందపడి ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన వెల్దుర్తి పట్టణంలోని 6వ వార్డులో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 6వ వార్డుకు చెందిన బాలరాజు (30) మార్బుల్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో పిల్లలతో ఆడుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కిందపడిపోయాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో బాలరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలరాజుకు భార్య నాగమణితో పాటు ఆరేళ్ల కుమార్తె, ఏడాది వయసున్న కుమారుడు ఉన్నారు. కాగా, ఏడాది క్రితం బాలరాజు తల్లి సరస్వతి కూడా అనారోగ్యంతో మృతి చెందింది. బాలరాజు మృతిచెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సర్వో ఆయిల్ తో ఇంజన్లు సురక్షితం

**వాహనదారుల భద్రతే ఇండియన్ ఆయిల్ కు ముఖ్యం**

**సర్వో ఆయిల్ రాయలసీమ రీజినల్ మేనేజర్ సురేంద్ర.**




**కర్నూలు :** వాహనదారులు తమ వాహనాలకు సర్వో ఆయిల్స్ వాడకంతో వాహన ఇంజన్లు సురక్షితంగా ఉంటాయని సర్వో ఆయిల్స్ రాయలసీమ రీజినల్ మేనేజర్ సురేంద్ర చెప్పారు. వాహనదారుల భద్రతే ఇండియన్ ఆయిల్ సంస్థ కు ముఖ్యమని అన్నారు. గురువారం కర్నూలులో భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్స్ ఓ హోటల్లో నిర్వహించిన రీసెల్లర్ మీట్ లో ఆయన పాల్గొని వాహన వినియోగదారులు, రీసెల్లర్లతో మాట్లాడారు. ఆధునాతన టెక్నాలజీతో ఇండియన్ ఆయిల్స్ ఆధ్వర్యంలో సర్వో లూబ్రికేంట్స్ సరికొత్త టెక్నాలజీతో కూడిన ఇంజన్ ఆయిల్స్ ను ప్రవేశపెట్టిందని చెప్పారు. సర్వో ఇంజన్ ఆయిల్ వాడకం వల్ల వాహనదారుల ఇంజన్లు సురక్షితంగా ఉండడంతో పాటు అత్యధిక కాలం మన్నికగా ఉంటాయని అన్నారు. సర్వో నూతనంగా ప్రవేశపెట్టిన హైపర్ సిరీస్ ఇంజన్ ఆయిల్స్ వాడకంతో అధిక మైలేజీ కూడా వస్తుందన్నారు .వాహన వినియోగదారులు చౌక ధరకు లభించే క్వాలిటీ లేని ఇంజన్ ఆయిల్ వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కు వాహనదారుల భద్రతే ముఖ్యమని స్పష్టం చేశారు. మిగతా ఇంజన్ ఆయిల్ కన్నా సర్వో ఇంజన్ ఆయిల్స్ అధిక శాతం నాణ్యంగా ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు, వాహన వినియోగదారులందరూ తమ మోటారు వాహనాలు, కార్లు, కమర్షియల్ పెద్ద వాహనాలకు సర్వో ఇంజన్ ఆయిల్ వాడకంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సర్వో హైపర్ సిరీస్ ఇంజన్ ఆయిల్ ఆధునిక టెక్నాలజీతో తయారు చేయబడిన ఫుల్ సింథటిక్ ఇంజన్ ఆయిల్ అని అన్నారు. ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ రీజినల్ హెడ్ అమర్ కుమార్ బలవంతరాయ్ తో పాటు కర్నూలు మేనేజింగ్ పార్ట్నర్ గోపాల కృష్ణారెడ్డి తదితర సర్వో ఆయిల్ రీసెల్లర్లు పాల్గొన్నారు.

# "సబ్ కోర్టు" పత్తికొండలో ఏర్పాటు చే యాల్సిందే

**కాలినడకతో న్యాయవాదుల నిరసన**



**పత్తికొండ :** రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ తో పాటు డివిజన్ కేంద్రమైన పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాల్సిందేనని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీనియర్ న్యాయవాదులు కారప్ప,ఎల్లారెడ్డి,సత్యనారాయణలు డి మాండ్ చేశారు. గురువారం పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధు బాబు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి నాలుగు స్తంభాల వరకు న్యాయవాదులు కాలినడకతో వచ్చి ని రసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2014 శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ ముఖద్వారం అ యిన కర్నూలులో శాశ్వత హైకోర్టు బెం చ్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వి ద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హోసూ రు పర్యటనలో 90 రోజుల్లో కర్నూల్ కి శాశ్వత హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని చెప్పారని గుర్తుచేశారు. కర్నూలు, అనం తపురం, కడప జిల్లాల ప్రజలు సుదూర ప్రాంతంలో ఉన్న విజయవాడ హైకోర్టు కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి కర్నూలులో శాశ్వ త హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో డివిజన్ కేంద్రమైన ప త్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటు కోసం ఎ మ్మెల్యే కేఈ శ్యాం కుమార్ లా-మినిస్టర్ గారిని కలిసి వివరించారని,కానీ లా మి నిస్టర్ ఇప్పటివరకు సబ్ కోర్ట్ గురించి ఎ టువంటి చర్యలు తీసుకోలేదని అన్నా రు. అందువల్ల పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ చొరవ చూపి పత్తికొండ లో సబ్ కోర్ట్ ఏర్పాటుకు కృషి చేయాల ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏ ర్పాటు కోసం కర్నూల్ బార్ అసోసియే షన్ నేతృత్వంలో వివిధ దశలో నిరస న, ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణయ్య, దామోదరాచా రి,రవి ప్రకాష్,నాగభూషణం రెడ్డి, నెట్టే కల్లు, రవి, నరసరావు, కబీర్,ఇలియాస్, నరసింహులు,వాసు,సుధా కృష్ణ, ము న్నయ్య, అరుణ్, అలీ, శ్రీనివాసరెడ్డి, వీర స్వామి,మధు,సాంబ,నాగరాజు, వీరేష్, బషీర్, రామంజి, లక్ష్మన్న, ఎర్రిస్వామి తది తరులు పాల్గొన్నారు.

# భవ్య పథకం కింద రాష్ట్రంలో 50 పార్కులు

**మంత్రి టీజీ భరత్**



**అమరావతి :** రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు భవ్య పథకం కింద 50 పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిం చిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. భవ్య పథకం కింద రెండు విడతల్లో 50 పార్కులను ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో 20 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, ఇందులో ఆరు పార్కుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు.

**మొదటి విడతలో ప్రతిపాదించిన ఆరు పార్కులు ఇవే..**

1. ఏపీ స్పేస్ సిటీ -- తిరుపతి జిల్లా: 1,000 ఎకరాలు
2. ఏపీ డ్రోన్ సిటీ -- కర్నూలు జిల్లా: 485.38 ఎకరాలు
3. టేకులోడు ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్ -- శ్రీ సత్యసాయి జిల్లా: 500 ఎకరాలు
4. మాకవారిపాలెం ఆర్గానిక్ ఫుడ్ పార్క్ -- అనకాపల్లి జిల్లా: 500 ఎకరాలు
5. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి జోన్ -- ప్రకాశం జిల్లా: 498 ఎకరాలు
6. వెల్దుర్తి మెగా టెక్స్టైల్ పార్క్ -- పల్నాడు జిల్లా: 500 ఎకరాలు

ఈ ఆరు పార్కుల ద్వారా రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు భారీగా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు సముద్రంలో కలవకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న పార్కుల్లోనూ ఇదే విధానంలో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కెమికల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఇందుకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 138 పార్కుల్లో ఇప్పటికే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టేందుకు సంబంధిత ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలతో చర్చలు జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక మౌలిక వసతుల ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని టీజీ భరత్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, పర్యావరణ పరిరక్షణ, కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# సామాజిక శంఖారావం జీప్యాత్రనుజండా ఊపి ప్రారంభించిన కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ




**ఎమ్మిగనూరు :** దళితవాడలో వీధులలో మౌలిక సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 24వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు మహాధర్నను జయప్రదం చేయాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న అధ్యక్షతన ఎమ్మిగనూరు టౌన్ 10 వార్డ్లోఉన్నఎస్సీ కాలనీనందు జీప్యాత్రను ప్రారంభించారు. సామాజిక శంఖారావం పేరుతో కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం(ఖవూా) వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలంలోని అన్ని గ్రామాలనుసందర్శించి గ్రామాలలో ఉన్నకెవిపిఎస్ నాయకులతో పాటు ఆయా గ్రామ ప్రజలను కలిసి 24 తారీకున జిల్లా కలెక్టరేట్కికదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిఎస్ రాధాకృష్ణ, సి గోవిందు, మాట్లాడుతూ నెల రోజుల నుంచి 20 గ్రామాల్లో దళిత పేటలో సర్వే నిర్వహించి అక్కడున్నటువంటి సమస్యలను అన్నింటి పైన ఎక్కడ సమస్యలు అక్కడే పరిష్కరించాలని గ్రామ సచివాలయాల్లో స్థానిక కెయుపిఎస్ నాయకుల ద్వారా అక్కడ ప్రజలతో కలుపుకొని వినతి పత్రాలు అందజేశారు. అలాగే ఈనెల మూడో తారీకునసర్వే చేసిన 20 గ్రామాలనుండి కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించి అన్న సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకపోవడం జరిగింది అన్నారు. ఇంతవరకు కూడా అధికారులు ఏ ఒక్క గ్రామాన్ని అయినా సందర్శిం చకుండా దళితులను సమస్యలు పట్టిపట్టనట్లుగావ్యవహరించడం చాలా దుర్మార్గమని అన్నారు. అందుకనే అధికారులు స్పందించి ఎమ్మిగనూరు మండలంలోని ప్రధానంగా మనిషిచనిపోతేపూడ్చడానికి 80 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కనీసం స్మశాన స్థలాలు లేకపోవడం ఉన్న స్మశానవాటికలకు కనీస సౌకర్యాలు లేకపోవడం చాలాసిగ్గుచేటని దళితవాడల్లోకనీస సౌకర్యాలు రోడ్లు డ్రైనేజీలు సమస్యలతో పాటుత్రాగడానికిమంచినీళ్లు సౌకర్యం లేకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే ఈనెల 24వ తేదీసోమవారం ఎమ్మిగనూరు మండలంలోని దళితుల దళిత వాడల సమస్యల కొరకు పెద్ద ఎత్తున వేల మందితో కలెక్టర్ కార్యాలయంని ముట్టడిస్తామని ఈ యొక్క ముట్టడికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు సుమాల అంతోని, బి రాముడు, సుమాల రాజు, గుడేకల్ ఆనందు, సురేష్, గుంటెప్ప, కలగొట్ల రంగన్న, కృష్ణ, మద్రి హుస్సేన్ అప్ప, దావీదు, ఏసు, రంగన్న, మార్కు, మోహన్, డేవిడ్, సుభాన్, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణపై బీజేపీ నేతల హర్షం




**కర్నూలు :** స్థానిక బిర్లా కాంపౌండ్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో బీజేపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి ఎస్ నాగరాజు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వారు పూర్తిగా స్వాగతించారు. మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో 33.33 శాతం, పట్టణ ప్రాంతాలలో 40 శాతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకే పరిమితం చేసిందని వారు విమర్శించారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు సముచిత స్థానం లభించిందని, చట్టసభల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. బీజేపీ నాయకుడు పీ టీ సాయి ప్రదీప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కులను కాపాడుతూ, వారికి రిజర్వేషన్లు కల్పించడంపై తీవ్ర సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. బీసీలు సమాజానికి వెన్నెముక అని, వారి రాజకీయ ఎదుగుదలకు ఎన్డీఏ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో తమకు దక్కాల్సిన ప్రాతినిధ్యాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా, సముచితంగా అమలు చేయడం ద్వారా వారికి స్థానిక నాయకత్వంలో సరైన భాగస్వామ్యం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమం కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, వారిని ప్రతి రంగంలోనూ ముందంజలో ఉంచడమే తమ ప్రభుత్వ ధ్యేయమన, ఈ చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు రాబోయే ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.ఎస్. నాగరాజు యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ని వెంకటేశ్వర్లు ,బీజేపీ నేత మరియు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు పి.టి. సాయి ప్రదీప్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరప్ప, సీనియర్ నాయకుడు దర్గా స్వామి , మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో 12వ భగవద్గీత మరియు 5వ భాగవత పోటీలు



**కర్నూలు :** కర్నూలు జిల్లా ఆలూరు లోని గుండాల హనుమన్న గారి బ్రెయిలీ భగవద్గీత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీమద్ భగవద్గీత మరియు భగవత పోటీలు తెలుగులోనే రాధాకృష్ణ బ్రెయిలీ భగవద్గీత ఆలయంలో నిర్వహిస్తున్నామని ఈపోటీల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రపంచ తెలుగు బ్రెయిలీ భగవద్గీత అనువాద కర్త, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బూర్ల తిక్కలక్ష్మన్న తెలిపారు. ఆలూరు లోని రాధాకృష్ణ బ్రెయిలీ భగవద్గీత ఆలయంలో ఈపోటీలను సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆంధులు మరియు వికలాంగులకు గీతాసారం-శాంతికి మార్గం సూక్తులు చెప్పడం పై పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అన్ని విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందిస్తామని తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా దేవాలయం లో ఆలయ పూజారి సిద్దలింగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తారని వివరించారు. ఆంధులు, వికలాంగులు ఈకార్యక్రమంలో రాయలసీమ వ్యాప్తంగా పాల్గోన వచ్చు అని సకలాంగులు కర్నూలు జిల్లా వ్యాప్తంగా పాల్గొనవచ్చని నిర్వహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా వీరేష్ ప్రిన్సిపాల్ మోడల్ కాలేజ్, బోయ ఈరన్న పీఈటీ, సద్గురువు బాలకృష్ణ, బసవరాజు శాంతి ఆశ్రమం పీఠాధిపతి, బత్తిని మహాదేవి పాల్గొంటారు. అదేవిధంగా ఈకార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా రంగనాయకులు ప్రధాన ఉపాధ్యా యులు, కురువ శ్రీకాంత్ ఉపాధ్యాయులు, చిరంజీవి రెడ్డి యంఈఓ-2, నాగజ్యోతి నవ్యరామాయణ రచయిత్రి, ఎన్.రాజశేఖర్ రెడ్డి, సీఐ ఆదోని, రవిశంకర్ రెడ్డి సీఐ. ఆలూరు, ప్రపంచ తొలి తెలుగు బ్రెయిలీ భగవద్గీత అనువాద కర్త బూర్ల తిక్క లక్ష్మన్న అంధమేధవులు విశ్వనాథ రెడ్డి, రాఘవయ్య, అనిల్ తదితరులు పాల్గొంటారు.

# 22 న సబ్ - జూనియర్స్ సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు




**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల సబ్ - జూనియర్స్ సాఫ్ట్ బాల్ బాలురు మరియు బాలికల క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహి స్తున్నట్లు కర్నూలు సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం. కుబేర నాయుడు, కె. విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం స్థానిక మాంటిస్సోరి హై స్కూల్ ఏ. క్యాంపు లో సబ్ - జూనియర్ బాలురు మరియు బాలికల ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో ఎంపికైన ఇరుజట్ల క్రీడాకారులు సెప్టెంబర్ లో 11,12,13 వ తేదీలలో విజయనగరం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.

**ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ది. 1-1-2012**

తరువాత జన్మించిన వారై ఉండాలని,క్రీడాకారులు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు రెండు జిరాక్స్ కాపీలు తీసుకొని రావలెను అని వారు తెలిపారు. ఇతర వివరముల కొరకు క్రింద తెలియజేసిన నెంబర్లను సంప్రదించవలెను. ఎం. కుబేర నాయుడు, (అధ్యక్షుడు ), కె. విజయ్ కుమార్, (కార్యదర్శి ) 7032088008, పి. గౌతమ్ రాజ్ (శిక్షకుడు) 7075372629.

# 23 నుంచి రిడ్జ్ స్కూల్‌లో సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ పోటీలు



**కర్నూలు :** ప్రతిష్ఠాత్మక సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్--2026 నిర్వహణకు రిడ్జ్ స్కూల్ సర్వం సిద్ధం చేసింది. ఈ ఛాంపి యన్‌షిప్ ఆగస్టు 23 నుంచి మూడు రోజుల పాటు పాఠశాల ప్రాంగణంలో జరగనుం ది. ఛాంపియన్‌షిప్ నిర్వహణకు సన్నాహకంగా పోటీకి సంబంధించిన అధికారిక లోగోను ఘనంగా పాఠశాల యాజమాన్యం ఆవిష్కరించారు. ఏకాగ్రత, ఖచ్చితత్వం, క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ లోగోను ప్రత్యేకంగా రూపొందించారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో రిడ్జ్ స్కూల్ సీఈఓ గోపినాథ్ గుడూరి, ఉప్ప సీఈవో సౌమ్య గోపినాథ్,డీన్ అండ్ స్టూడెంట్ అఫైర్స్ ఉ జనరల్ అడ్మినిస్ట్రేషన్ రాజేంద్రన్,ప్రిన్సిపాల్ రాజ్‌కమల్ మాథ్యూస్ పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ ప్రతిష్ఠాత్మక ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు,పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 600కు పైగా పాఠశాలలకు చెందిన 2,000 మందికి పైగా యువ ఆర్చర్లు పాల్గొం టున్నట్లు తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్ యువ ఆర్చర్లకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, అత్యున్నత స్థాయి పోటీ అనుభవాన్ని పొందేందుకు గొప్ప వేదికగా నిలవనుంది. పోటీలను వృత్తిపరమైన ప్రమాణాలు, పారదర్శకత,భద్రతతో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో ప్రభుత్వ ప్రాధాన్యాలేంటి - హైకోర్టు ప్రశ్న

**పరిహారం అందక కోర్టుల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్న హైకోర్టు**

**మరోవైపు సంక్షేమ పథకాలకు చెల్లింపులు చేస్తున్నారని వ్యాఖ్య**

**పథకాలకు చట్టబద్ధత ఏమిటో చెప్పండని హైకోర్టు ప్రశ్న**




నిధుల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడానికి కోర్టుకు ఆసక్తి లేదని, అయితే ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో ప్రభుత్వానికున్న ప్రాధాన్యాలేమిటో తెలియాల్సిన అవసరం ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఓవైపు ఉన్న ఎకరా, అరెకరాను ప్రభుత్వానికిచ్చి పరిహారం కోసం సన్నకారు రైతులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు సంక్షేమ పథకాలకు చెల్లింపులు చేస్తున్నారని పేర్కొంది. సంక్షేమ పథకాలకు కోర్టు వ్యతిరేకం కాదని, ప్రజాధనం చెల్లింపుల్లో ప్రాధాన్యం ఉండాలన్నదే తమ ఉద్దేశమని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్?పై విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రుణాలు చేసి సంక్షేమ పథకాలను అమలు చేస్తారా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భూ సేకరణలో భూమిని కోల్పోయిన బాధితులు కోర్టు ధిక్కరణ కేసులు వేస్తున్నారని, అధికారులు కోర్టులకు వచ్చి చెల్లింపులకు నిధుల కొరత ఉందని చెబుతున్నారని తెలిపింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తీసుకువచ్చి ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వెచ్చించవచ్చంది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే తొలగించాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందంటూ గురువారానికి వాయిదా వేసింది.కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ పిటిషన్ విచారణార్హం కాదని, ప్రభుత్వం నుంచి తప్పు ఉంటే పిటిషన్‌ల ద్వారా నిలదీయవచ్చని, ఇది బాల్య వివాహాలను అరికట్టడానికి, బాలికా విద్యను ప్రోత్సహించడానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకమన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమల్లో ఉన్నాయన్నారు.ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ పథకాల అమలుకు చట్టబద్ధత గురించి చెప్పాలని, ప్రభుత్వ జీవోలు, ఆర్థిక శాఖ అనుమతులు సరిపోతాయా అంటూ ప్రశ్నించగా అదనపు ఏజీ సమాధానమిస్తూ పథకం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారని, దాన్ని శాసనసభ ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా నిధులు వినియోగించరాదన్నారు. ఏఏజీ వాదనలు కొనసాగిస్తూ కౌంటరు దాఖలు చేశామని, ప్రస్తుతం పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై సమగ్ర కౌంటర్ దాఖలు చేస్తామని, స్టే ఎత్తివేయాలని కోరగా న్యాయమూర్తి స్పందిస్తూ దీనిపై సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉందంటూ విచారణను నేటికి వాయిదా వేశారు.ఈ పిటిషన్‌పై విచారణకు సంబంధించిన అంశాలపై ఎలాంటి కథనాలు రాకూడదని సామాజిక మాధ్యమాలకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. తెలుగు స్క్రైబ్ సహా సామాజిక మాధ్యమాల్లో ఈ కథనానికి సంబంధించి ఉన్న అంశాలను తొలగించాలని ఆదేశించారు. ప్రస్తుత పిటిషన్ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో ఈ కథనాలను ఉంచి బెదిరింపులకు దిగుతున్నారని, రక్షణ కల్పించాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తుపై ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# వైఎస్సార్ హెరిటేజ్ మ్యూజియానికి ప్రభుత్వ మెరుగులు

# 'ఈజిప్ట్‌మమ్మీ' సంరక్షణకు రూ.82 లక్షలు

**డాక్టర్ వైఎస్సార్ స్టేట్ మ్యూజియాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి**

**హెరిటేజ్ స్టేట్ మ్యూజియానికి మెరుగులు దిద్దనున్న సర్కార్**

**చారిత్రక, పురావస్తు సంపదకు నిలయమైన స్టేట్ మ్యూజియం**




చారిత్రక, పురావస్తు సంపదకు నిలయమైన ఆ మ్యూజియానికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగులు దిద్దనుంది. ఆ సంగ్రహాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇన్నాళ్లుగా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురైన ఆ పురావస్తు ప్రదర్శనశాలను సమగ్రంగా పునరుద్ధరించడానికి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు మెచ్చేలా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనుంది.హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని డా.వైఎస్సార్ స్టేట్‌హెరిటేజ్ మ్యూజియాన్ని సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. సంగ్రహాలయంలోని బ్రాంజ్, బుద్ధిస్ట్, శిల్పకళ, ఫిరంగులు, పెయింటింగ్ గ్యాలరీలను పరిశీలించి అక్కడ భద్రపరిచిన అరుదైన పురావస్తు, చారిత్రక వస్తువుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈజిప్టియన్ మమ్మీ కోసం రూ.82 లక్షల ఖర్చు : మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా ఉన్న క్రీస్తు పూర్వం 2,500 సంవత్సరం నాటి ఈజిప్టియన్ మమ్మీని మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. ఇంతటి ప్రాచీనమైన ఈ మమ్మీని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా అత్యంత భద్రంగా సంరక్షించాలని అధికారులను సూచించారు. జర్మన్ నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈజిప్టియన్ మమ్మీ సంరక్షణకు రూ.82 లక్షలు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు.ప్రత్యేక ప్రణాళికలు : భాగ్యనగరానికి వచ్చే దేశ, విదేశీ పర్యాటకులు తప్పనిసరిగా సందర్శించే ప్రదేశంగా హెరిటేజ్ మ్యూజియాన్ని తీర్చిదిద్దాలని అధికారులకు మంత్రి జూపల్లి సూచించారు. ఇక్కడి అరుదైన పురావస్తు సంపద, చారిత్రక విశేషాలను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలని చెప్పారు. పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. మ్యూజియం పునరుద్ధరణకు అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మ్యూజియం పునర్నిర్మాణం, భవన సంరక్షణ, పెయింటింగ్ పనులకు సంబంధించిన అంచనాలను రూపొందించి వారంలోగా సమర్పించాలని పురావస్తు శాఖ డైరెక్టర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.వైఎస్‌హెరిటేజ్‌మ్యూజియానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తాం. ఈ హెరిటేజ్‌మొత్తాన్ని సంరక్షణ చేస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా దీన్ని పునఃనిర్మాణం చేస్తున్నాం. అయితే నిరాదరణకు గురైన మాట వాస్తవమే. మళ్లీ నిధులు ఎంత ఖర్చు అయినా కూడా వీటిని కాపాడుకుంటూ టూరిస్టులను ఆకర్షించే విధంగా దీన్ని రీ-ఓపెన్‌చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి.

# ఏపీకి అత్యంత గడ్డుకాలం ఎల్‌నినోతో సాగుకే కాదు, తాగునీటికీ తిప్పలే

**తాగునీటికీ ఎల్‌నినో గుబులు**

**జలాశయాలకూ నీటి కొరతే**

**ఉన్న జలాలను కాపాడుకోవాలని జలవనరుల శాఖ ప్రణాళిక**

**వచ్చే జూన్ వరకు జాగ్రత్తగా వాడుకోవాలని సూచన**




ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులతో తాగునీటికీ కష్టాలు తప్పేలా లేవని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుబాటులో ఉన్న జలాలను కాపాడునేలా ప్రణాళికలు రచిస్తున్నారు. జలాశయాలకు ఆశించిన స్థాయిలో ప్రవహాలు రావడం లేదని, ఉన్న నీటిని వచ్చే జూన్ వరకు తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వాడుకోవాలని సూచిస్తున్నారు. గతంలో ఇలాంటి దారుణ పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని విశ్లేషిస్తున్నారు.తీవ్ర ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర జలవనరులశాఖ 2027 జూన్ నెలాఖరు వరకు తాగునీటి ప్రణాళికకు తొలి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే వర్షాభావంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనూ ఇంతకుమించిన వర్షాభావం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. జలాశయాలకు అక్టోబరు నెలాఖరు వరకు ఏ మేరకు ప్రవహాలు వస్తాయో అంచనాలు రూపొందించారు.ఏతాగునీటి ప్రణాళికకు తొలి ప్రాధాన్యం: ప్రస్తుతం ఉన్న నీరు సాగుకు ఉపయోగించినా సరిపోయేలా లేదు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి జలాశయం కింద 2027 జూన్ నెలాఖరు వరకు తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని సర్కారు యోచిస్తోంది. రాయలసీమ ఎమ్మెల్యేలతో సైతం సమావేశం ఏర్పాటు చేసి తుంగభద్ర నీటిని భద్రంగా వినియోగించుకోవాల్సిన పరిస్థితులను ప్రభుత్వం వివరించింది. సమీప ఎల్‌నినో సంవత్సరాలను పరిశీలిస్తే ఇంత దారుణ పరిస్థితులు ఎప్పుడూ లేవని అధికారులు విశ్లేషిస్తున్నారు. 2015-16లో 5 శాతం, 2016-17లో 27 శాతం, 2018-19లో 32 శాతం లోటు, 2023-24లో 16 శాతం లోటు వర్షపాతం నమోదయ్యాయని చెబుతున్నారు. 2026లో ఏకంగా 35.5 శాతం లోటు వర్షపాతం అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఒక్క జిల్లాలోనూ సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం లేదంటున్నారు. 14 జిల్లాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉంటాయని అంచనా వేస్తున్నారు.ఏపీకి అత్యంత గడ్డుకాలంగా: కృష్ణా నది పరివాహంలో జలాశయాలకు నీటి ప్రవాహం సాధారణం కన్నా తక్కువ ఉంటుందని జలవనరులశాఖ అధికారులు భావిస్తున్నారు. సాధారణ నీటి నిల్వలతో పోలిస్తే ఆలమట్టికి 58 శాతం, నారాయణపూర్‌కు 70 శాతం, ఉజ్జయిని డ్యాంకు 23 శాతం, జూరాలకు 74 శాతం, తుంగభద్రకు 8 శాతం, సుంకేశుల బ్యారేజికి 80 శాతం, శ్రీశైలం ప్రాజెక్టుకు 72 శాతం తక్కువ నీటి నిల్వలు చేరుతాయని అంచనా వేశారు. ఎగువ జలాశయాల్లోని లోటు రాష్ట్రానికి అత్యంత గడ్డుకాలంగా పరిణమిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు గోదావరి నదిలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు. ఆగస్టు నుంచి డిసెంబరు మధ్య 58 శాతం తక్కువ ప్రవాహం ఉంటుందని భావిస్తున్నారు. గోదావరిలో వెయ్యి 71 టీఎంసీలు ఇంకా వచ్చే ఆస్కారం ఉన్నా ఆ నీటిని పట్టిసీమ, పురుషోత్తపట్నం, పుష్కర వంటి ఎత్తిపోతల పథకాలతో తప్ప పెద్దగా వినియోగించుకునే అవకాశం లేదంటున్నారు. పట్టిసీమ నుంచి కృష్ణాకు నీటి మళ్లింపు ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. పోలవరం ఎడమ కాలువ నుంచి ఇచ్చే నీళ్లతో చెరువులు, జలాశయాలు అన్నీ నింపి ఉంచాలని ఆలోచన చేస్తున్నారు. పెన్నా, వంశధార, నాగావళి పరివాహకాల్లోనూ సాధారణం కన్నా తక్కువ ప్రవాహాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.2027 జులై వరకు తాగునీటి కోసం: కృష్ణాపై ఉన్న ఉమ్మడి జలాశయాల నీటిని ప్రస్తుత నీటి సంవత్సరంలో తాగునీటికి మాత్రమే ఉపయోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించింది. శ్రీశైలంలో ఆగస్టు రెండో వారం నాటికి అందుబాటులో ఉన్న నీటి నిల్వల ఆధారంగా రాష్ట్రానికి 115.70 టీఎంసీల నీటి వాటా దక్కుతుందని పేర్కొంది. అక్టోబరు నెలాఖరు వరకు 47 టీఎంసీలు తాగునీటి అవసరాలకు ఇవ్వాలని కోరింది. పోతిరెడ్డిపాడు నుంచి 22 టీఎంసీలు రాయలసీమ జిల్లాలకు, హంద్రీనీవా కింద 11 టీఎంసీలు, సాగర్ కుడి కాలువ కింద 7 టీఎంసీలు, ఎడమ కాలువ కింద ఏపీకి ఒక టీఎంసీ, కృష్ణా డెల్టాకు 6 టీఎంసీలు అవసరమని పేర్కొంది. తుంగభద్ర కింద సైతం హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీల్లో 2027 జులై వరకు తాగునీటి కోసం 16 టీఎంసీలు నిల్వ చేసుకోవాల్సి ఉంది. ఈ కాలువల కింద ఇప్పటికే సాగు చేసిన ఆరుతడి పంటలకు జాగ్రత్తగా నీళ్లు ఇస్తూ ఇక పంటలు సాగు చేయకుండా చూస్తూ అత్యంత కట్టుదిట్టమైన పర్యవేక్షణతో వినియోగించాలని నిర్ణయించారు.

# మత్స్యకారుల కోసం కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్ - గాలింపు చర్యలపై చంద్రబాబు ఆరా

**కోనసీమ జిల్లాలో వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కోసం కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**

**గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

**బాధిత మత్స్యకార కుటుంబాలను పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు**



కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి ఈ నెల 3న వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ గుర్తించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. భారత తీర రక్షక దళం, నేవీ బృందాలు రంగంలోకి దిగి వారి కోసం విస్తృతంగా గాలిస్తున్నాయి. ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకుంటోంది.ఈ క్రమంలోనే మత్స్యకారుల సెర్చ్ ఆపరేషన్ పై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మత్స్యకారుల కోసం కోస్ట్‌గార్డ్స్, మెరైన్ పోలీసులతో పాటు రెండు డార్నియర్ విమానాలు, నేవీ బోట్లతో పాటు మరో 7 బోట్లతోనూ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాకినాడ, భైరవ-పాలెం, విశాఖ, పారాదీప్ బోట్లను అధికారులు అప్రమత్తం చేశారు.పారాదీప్‌కు 14 నాటికల్ మైళ్ల దూరంలో కొన్ని పడవలను గుర్తించిన అధికారులు వాటి వివరాలపై ఆరా తీస్తున్నారు. గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుంది. గాలింపు చర్యలపై కుటుంబసభ్యులకు ఎప్పడికప్పుడు చెప్పాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.మరోవైపు గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రిని చూసి వారు కన్నీరుమున్నీరయ్యారు. వారికి అచ్చెన్నాయుడు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మత్స్యకారుల ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. గల్లంతైన వారి కోసం ప్రభుత్వం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఓడలరేవు నుంచి ఈ నెల 3న సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారుల నుంచి వైర్‌లెస్ సంబంధాలు తెగిపోవడంతో ఆందోళన నెలకొందన్నారు. ఇందులో అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలకు చెందినవారు ఉన్నట్లు చెప్పారు.గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయు."బాధిత మత్స్యకార కుటుంబాలు ఈ నెల 15న పోలీసు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాం. భారత తీర రక్షక దళం, నేవీ బృందాలు రంగంలోకి దిగి విస్తృతంగా గాలిస్తున్నాయి. అత్యాధునిక రెండు విమానాలతో నేవీ ప్రత్యేక సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. పారాదీప్ సమీపంలో బోటు జాడ పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో 'ముత్యాలమ్మ' పేరుతో ఉన్న బోటు కనిపించినట్లు సమాచారం అందింది. ఆ బోటు వివరాలు రెండు గంటల్లో పూర్తిగా తెలిసే అవకాశం ఉంది." అచ్చెన్నాయుడు, మంత్రి.ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకురావడమే లక్ష్యంగా అన్ని విధాలా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గల్లంతైన బోటులో 20 రోజులకు సరిపడా బియ్యం, సుమారు వెయ్యి లీటర్ల డీజిల్ ఉన్నట్లు చెప్పారు. సాధారణంగా ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు. అయితే కొత్తగా కొనుగోలు చేసిన బోటు కావడంతో ట్రాన్స్‌పాండర్ ఏర్పాటు చేయకుండానే చేపల వేటకు వెళ్లినట్లు మంత్రి వెల్లడించారు.తుపాను సమయంలో సముద్రంలో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడిన వెంటనే మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నామని అచ్చెన్నాయుడు వివరించారు. అన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలను విస్తృతం చేశామన్నారు. మత్స్యకారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా బయటపడతారని ఆశిస్తున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# విశాఖ వేదికగా ప్రతిష్ఠాత్మక 'బ్రిక్స్' సదస్సు హాజరుకానున్న సీఎం చంద్రబాబు

**విశాఖలో బ్రిక్స్ దేశాల సదస్సుకు రంగం సిద్ధం . ఈ నెల 22, 23న బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశాలు . హాజరుకానున్న బ్రిక్స్ దేశాల మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు**



అంతర్జాతీయ స్థాయిలో మరో ప్రతిష్ఠాత్మక సదస్సుకు విశాఖపట్నం వేదిక కాబోతోంది. ఈ నెల 22, 23 తేదీల్లో నగరంలో బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశాలు అట్టహాసంగా జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్ కోసం నగర యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు రానుండటంతో నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.11 దేశాల నుంచి ప్రతినిధుల రాక : ఈ అంతర్జాతీయ సదస్సుకు బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా (బ్రిక్స్) దేశాలతో పాటు ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేసియా దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. మొత్తం 11 దేశాల నుంచి ఐదుగురు మంత్రులు, 50 మంది ఉన్నత స్థాయి అధికారులు విశాఖ రానున్నారు. వీరంతా గురువారం నుంచే నగరానికి చేరుకోనున్నారు.క్రీడలు, యువత భవితపై కీలక చర్చలు ఈ ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సులో సభ్య దేశాలు పలు కీలక అంశాలపై చర్చించనున్నాయి. ప్రధానంగా యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, సాధికారత తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరపనున్నారు. వీటితో పాటు క్రీడాభివృద్ధి, క్రీడా రంగంలో సాంకేతికత వాడకం, క్రీడా పరిశ్రమ, సామర్థ్య నిర్మాణంపై సమాలోచనలు చేస్తారు. ముఖ్యంగా అంతరించిపోతున్న సంప్రదాయ, స్వదేశీ క్రీడల పరిరక్షణకు ఉమ్మడిగా తీసుకోవాల్సిన చర్యలపై సభ్య దేశాలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ఆకట్టుకోనున్న సైకిల్ ర్యాలీ ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా హాజరుకానున్నారు. ఈ ఈవెంటను పురస్కరించుకుని నగరంలో పలు ఆకర్షణీయమైన కార్యక్రమాలను పర్యాటక శాఖ ప్లాన్ చేసింది. ముఖ్యంగా విశాఖలోని చారిత్రక బౌద్ధారామ ప్రాంతమైన తొట్లకొండలో బ్రిక్స్ దేశాల ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పర్యావరణహిత కార్యక్రమంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే ఆర్కే బీచ్ రోడ్డులో 'బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైకిల్ ర్యాలీ'ని నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ ఉత్సాహంగా సుమారు 5 కిలోమీటర్ల మేర సాగనుంది.ముమ్మరంగా ఏర్పాట్ల పరిశీలన విశాఖలో అడుగుపెట్టనున్న అంతర్జాతీయ ప్రతినిధులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆర్కే బీచ్, తొట్లకొండ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ స్వయంగా పర్యవేక్షించారు. భద్రత, రవాణా, వసతి, ఆహార విషయాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సదస్సును విజయవంతం చేసి విశాఖ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించేలా అధికారులు కృషి చేస్తున్నారు.

# హైదరాబాద్ సెక్స్ రాకెట్ కేసు ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

**సెక్స్ రాకెట్ కేసులో 33 మందికి శిక్షలు ఖరారు .ఐదుగురు ప్రధాన దోషులకు జీవిత ఖైదు విధించిన పోక్సో కోర్టు . 2015లో వెలుగుచూసిన మైనర్ల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ కేసులో తీర్పు . బాధిత మైనర్లకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశం . మరో 28 మందికి 3 నుంచి 14 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష**



హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన 2015 నాటి మైనర్ల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో 33 మందిని దోషులుగా తేల్చిన న్యాయస్థానం, వీరిలో ఐదుగురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. తెలంగాణ సీఐడీ మహిళా భద్రతా విభాగం దర్యాప్తు చేసిన ఈ కేసు విచారణ సుదీర్ఘ కాలం పాటు కొనసాగింది.హెచ్‌ఏసీఏ భవన్‌లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఉదయ్ భాస్కర్ రావు ఈ తీర్పును వెలువరించారు. ఐదుగురికి జీవిత ఖైదుతో పాటు, మరో ముగ్గురికి 14 ఏళ్లు, 14 మందికి 10 ఏళ్లు, మిగిలిన 11 మందికి మూడేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించారు. బాధితులు అనుభవించిన శారీరక, మానసిక క్షోభను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. బాధితులైన తొమ్మిది మంది మైనర్ బాలికలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది.2015 జులై 17న ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఒక గ్రామానికి చెందిన బాలికకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, కొందరు వ్యక్తులు ఆమెను వ్యభిచార కూపంలోకి నెట్టారు. నాలుగు నెలల పాటు నరకయాతన అనుభవించిన ఆ బాలిక, అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకుని సీఐడీ అధికారులను ఆశ్రయించింది.బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సీఐడీ అధికారులు.. వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి 45 మందిని అరెస్ట్ చేశారు. వారి చెర నుంచి తొమ్మిది మంది మైనర్లతో పాటు మరికొంతమంది మహిళలను రక్షించారు. నిందితులపై పోక్సో చట్టం, ఐపీసీ, అనైతిక రవాణా నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం నిందితులను దోషులుగా తేల్చి కఠిన శిక్షలు ఖరారు చేసింది.

# మద్యం కేసు సిట్ పీటీ వారెంట్‌ను వెనక్కి పంపిన ఏసీబీ కోర్టు


**మద్యం టెండర్ల కేసులో సిట్ దాఖలు చేసిన పీటీ వారెంట్ వాపస్ . కాసిరెడ్డి, వాసుదేవరెడ్డి వారెంట్‌ను తిరస్కరించిన ఏసీబీ కోర్టు . గతంలో వీరి రిమాండ్‌ను రద్దు చేసిన హైకోర్టు ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు కోర్టు ముందు హాజరు . సమన్లు అందినప్పుడు విచారణకు రావాలని నిందితులకు సూచన**



మద్యం రవాణా టెండర్లలో జరిగిన అవకతవకల కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) చుక్కెదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కాసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డిలపై సిట్ అధికారులు దాఖలు చేసిన ప్రొడక్షన్ కమ్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది.ఈ కేసులో కాసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, కారుమూరి సునీల్‌ను సిట్ నిందితులుగా చేర్చింది. అయితే, వీరిని అంతకుముందే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో సిట్ అధికారులు వీరిని పీటీ వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. అయితే, తమ రిమాండ్ చెల్లదంటూ రాజశేఖర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది.ఈ నేపథ్యంలో, రెండు రోజుల క్రితం సిట్ అదిూ్రకారులు మళ్లీ కొత్తగా పీటీ వారెంట్‌ను దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన ఏసీబీ కోర్టు, ఆ వారెంట్‌ను తిరస్కరిస్తూ వెనక్కి పంపింది.ఇదే కేసుకు సంబంధించి మరో ముగ్గురు నిందితులు కె. ధనుంజయ రెడ్డి, పి. కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప బుధవారం విజయవాడ ఏసీబీ కోర్టు ఎదుట హాజరయ్యారు. సమన్లు అందిన తర్వాతే విచారణకు హాజరు కావాలని జ్యుడీషియల్ అధికారి ఎల్. తేజోవతి వారికి సూచించారు.

# బావిలోకి దూసుకెళ్లిన కారు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

**ప్రమాదంలో భర్త రాజు, భార్య భాగ్య, ఇద్దరు చిన్నారులు మృతి . మృతులు బల్వంతపూర్ గ్రామానికి చెందినవారిగా గుర్తింపు . క్రేన్ సహాయంతో మృతదేహాలను బావి నుంచి వెలికితీసిన పోలీసులు**



సిద్దిపేట జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. దుబ్బాక మండలం అప్పన పల్లి గ్రామ శివారులో రహదారి పక్కన ఉన్న బావిలోకి కారు అదుపుతప్పి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుూూగురు అక్కడికక్కడే మృతి చెందారు. దుబ్బాక మండలంలోని బల్వంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు(30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక(2) కారులో సిద్దిపేట నుంచి తమ ఇంటికి వెళ్తుండగా బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ సాయంతో బావి నుంచి కారును బయటతీసి, మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలను తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో బల్వంతాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా
# ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు





సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటిషీయన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది



## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?
# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

### ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

### ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

### వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం



ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

### ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ అలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

### థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

### చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగాసాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

### తయారీ విధానం:

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

## రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆర్బీఐ కీలక ప్రతిపాదనలు హోమ్ లోన్ ఈఎంఐలపై డబుల్ ఎఫెక్ట్

**ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఆర్బీఐ కొత్త ముసాయిదా విడుదల**

**ప్రతి 3 నెలలకు వడ్డీ రేట్లను సవరించాలని ప్రతిపాదన**

**రుణగ్రహీతలపై మరింత వేగంగా రేట్ల కోత, పెంపు ప్రభావం**

**ఆమోదం లభిస్తే 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి**

**పాత రుణాల మార్పునకు 2029 ఏప్రిల్ 1 వరకు గడువు**

ఫ్లోటింగ్ వడ్డీ రేట్లతో గృహ, ఇతర రుణాలు తీసుకున్న వారికి 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్బీఐ) కీలకమైన మార్పులను ప్రతిపాదించింది. వడ్డీ రేట్ల మార్పులను మరింత వేగంగా రుణగ్రహీతలకు వర్తింపజేసేందుకు కొత్త నిబంధనల ముసాయిదాను విడుదల చేసింది. అయితే, ఈ ప్రతిపాదనల వల్ల మీ నెలవారీ ఈఎంఐపై తక్షణమే ఎలాంటి ప్రభావం ఉండదని గమనించాలి. ప్రస్తుతం ఇది కేవలం ముసాయిదా దశలోనే ఉంది. ఈ ముసాయిదాపై అభిప్రాయాలు తెలిపేందుకు 2026 సెప్టెంబర్ 11 వరకు గడువు విధించారు. ఒకవేళ ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే, 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి. దీనివల్ల వడ్డీ రేట్ల కోత లేదా పెంపు ప్రభావం రుణగ్రహీతలపై చాలా వేగంగా పడనుంది. ప్రతి 3 నెలలకు వడ్డీ రేట్ల సవరణ ప్రస్తుతం చాలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఫ్లోటింగ్ రేట్ రుణాలపై వడ్డీ రేట్లను సంవత్సరానికి ఒకసారి మాత్రమే సవరిస్తున్నాయి. దీనివల్ల ఆర్బీఐ రెపో రేటు తగ్గించినా, దాని ప్రయోజనం వినియోగదారులకు చేరడానికి కొన్ని నెలల సమయం పడుతోంది. ఈ జాప్యాన్ని నివారించేందుకు, ఆర్బీఐ కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. దీని ప్రకారం.. ఫ్లోటింగ్ రేట్ రుణాలపై వడ్డీ రేట్లను గరిష్ఠంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సవరించాల్సి ఉంటుంది. అంటే.. రెపో రేటు తగ్గితే ఆ ప్రయోజనం త్వరగా అందుతుంది, అదే సమయంలో రేటు పెరిగితే ఆ భారం కూడా అంతే వేగంగా పడుతుంది. ఛాయిస్ ఫిన్‌సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. "తక్షణమే వడ్డీ రేటు తగ్గడం కంటే, సమయం, పారదర్శకతే ఇక్కడ వినియోగదారుడికి లభించే అసలైన ప్రయోజనం. రెపో రేటు కోత ప్రయోజనం ఇకపై నెలల తరబడి నిలిచిపోదు. అలాగే, రుణ ఒప్పందంలో ఏ బెంచ్‌మార్క్‌ను అనుసరిస్తున్నారు, ఎంత తరచుగా రేటు మారుతుందనేది స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది" అని వివరించారు. పాత, కొత్త రుణాలపై ప్రభావం ఎలా ప్రతిపాదనలు కేవలం ఫ్లోటింగ్ రేట్ రుణాలకు మాత్రమే వర్తిస్తాయి. పర్సనల్, ఆటో లోన్లు చాలా వరకు స్థిర వడ్డీ రేటుతో ఉంటాయి కాబట్టి, వాటి ఈఎంఐలపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఇప్పటికే ఫ్లోటింగ్ రేటుపై రుణం తీసుకున్న వారు ఇప్పుడేమీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పాత రుణాలను కొత్త విధానంలోకి మార్చుకోవడానికి 2029 ఏప్రిల్ 1 వరకు గడువు ఉంటుంది. వినియోగదారుడి అంగీకారంతో ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఈ మార్పు జరుగుతుంది. కొత్తగా రుణం తీసుకునేవారు ఏం గమనించాలి కొత్తగా హోమ్ లోన్



తీసుకునేవారు కేవలం తక్కువ వడ్డీ రేటును మాత్రమే కాకుండా కొన్ని ముఖ్యమైన విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. 1.స్ప్రెడ్: బ్యాంకులు తమ బెంచ్‌మార్క్ రేటుపై అదనంగా వసూలు చేసే మార్జిన్‌ను 'స్ప్రెడ్' అంటారు. ఇది రుణం మొత్తం కాలానికి స్థిరంగా ఉంటుంది కాబట్టి, తక్కువ స్ప్రెడ్ ఉన్న బ్యాంకును ఎంచుకోవడం మంచిది. 2.రీసెట్ ఫ్రీక్వెన్సీ: వడ్డీ రేటును ఎంత తరచుగా సవరిస్తారో స్పష్టంగా తెలుసుకోవాలి. 3.ఈఎంఐ హెడ్‌రూమ్: భవిష్యత్తులో వడ్డీ రేట్లు పెరిగితే ఈఎంఐ భారాన్ని మోయగలరా? లేదా? అనేది ముందే అంచనా వేసుకోవాలి. ప్రస్తుతం ఆర్బీఐ రెపో రేటు 5.25% వద్ద స్థిరంగా ఉంది. భవిష్యత్తులో రేట్ల మార్పులు జరిగినప్పుడు, వాటి ప్రభావం ఈ కొత్త నిబంధనల వల్ల మరింత వేగంగా ఉంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఇండిగో వెబ్‌సైట్ డౌన్ టికెట్లు బుక్ చేసుకోలేక ప్రయాణికుల అవస్థలు



దేశీయ విమానయాన మార్కెట్లో అతిపెద్ద సంస్థ ఇండిగో వెబ్‌సైట్‌లో బుధవారం సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో పలువురు ప్రయాణికులు విమాన టికెట్లు బుక్ చేసుకోలేకపోయారు. ఢిల్లీ నుంచి పలు నగరాలకు వెళ్లేందుకు ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు ఈ సమస్య ఎదురైంది. వేర్వేరు తేదీల్లో విమానాల కోసం వెతికినా అందుబాటులో ఉన్న సర్వీసుల వివరాలు కనిపించలేదని ప్రయాణికులు తెలిపారు. మరో ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌లోనూ ఇండిగో టికెట్ బుక్ చేసుకునే సమయంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు సందేశం వచ్చింది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ ప్రయత్నించాలని సూచించింది. వెబ్‌సైట్ సమస్యపై పలువురు ప్రయాణికులు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఫిర్యాదు చేశారు. టికెట్లు బుక్ చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్ చెక్-ఇన్ పూర్తి చేయడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. విమానాల వివరాలు కనిపించకపోవడంతో తదుపరి ప్రక్రియకు వెళ్లలేకపోయామని తెలిపారు. అయితే ఈ సాంకేతిక సమస్యకు కారణమేంటన్న దానిపై ఇండిగో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సమస్య ఎంతమందిని ప్రభావితం చేసిందన్న వివరాలు కూడా వెల్లడించలేదు. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగోకు 65 శాతానికి పైగా వాటా ఉంది. గత డిసెంబరులోనూ సంస్థ భారీ స్థాయిలో కార్యకలాపాల సమస్యను ఎదుర్కొంది. పైలట్ల రోస్టర్ నిర్వహణలో లోపాల కారణంగా సుమారు 4,500 విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజా ఘటనతో విమాన ప్రయాణాలకు సంబంధించిన డిజిటల్ సేవలపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. టికెట్ బుకింగ్, విమాన వివరాలు, ఆన్‌లైన్ చెక్-ఇన్ వంటి సేవలన్నీ వెబ్‌సైట్లు, యాప్‌లపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఇలాంటి సాంకేతిక సమస్యలు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధర నేటి రేట్లు ఇవే

**హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,900**

**22 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,42,910గా నమోదు**

**అంతర్జాతీయ పరిణామాలతో పసిడికి పెరుగుతున్న డిమాండ్**

**తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఒకేలా ఉన్న ధరలు**



తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ వారం ప్రారంభం నుంచి పసిడి ధరలు నిలకడగా పెరుగుతూ వస్తున్నాయి. బుధవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,900 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,42,910గా నమోదైంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచకపోవచ్చనే అంచనాలు, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా ఎంచుకుంటున్నారు. దీంతో పసిడికి డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నగరాల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఈ నగరాల్లో 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,16,930గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోని మార్పులకు అనుగుణంగా దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి.

# టర్మ్ ఇన్సూరెన్స్ వాయిదా వేస్తున్నారా మీరు చేస్తున్న అతిపెద్ద తప్పు ఇదే

**టర్మ్ ఇన్సూరెన్స్‌ను వాయిదా వేస్తున్న చాలామంది యువత**

**25 ఏళ్లతో పోలిస్తే 35 ఏళ్లకు ప్రీమియం 40-70% అధికం**

**ప్రీమియం కన్నా 10 ఏళ్లపాటు ఆదాయానికి రక్షణ లేకపోవడమే పెద్ద నష్టం**

**వయసుతో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలతో పాలసీ పొందడం కష్టతరం**

**భవిష్యత్ ఆదాయానికి రక్షణే ఇన్సూరెన్స్ లక్ష్యమని నిపుణుల విశ్లేషణ**



చాలామంది భారతీయ యువతకు టర్మ్ ఇన్సూరెన్స్ అనేది 'తర్వాత చూద్దాం' అనే జాబితాలో ఉంటుంది. ముందు పెళ్లి, తర్వాత పిల్లలు, ఆపై ఇంటి రుణం ఇలా జీవితంలో బాధ్యతలు పెరిగాక ఎప్పుడో ఒకప్పుడు ఇన్సూరెన్స్ గురించి ఆలోచిస్తుంటారు. కానీ, ఈ జాప్యం వల్ల కేవలం అధిక ప్రీమియం చెల్లించడమే కాదు, అంతకుమించిన నష్టాన్ని కొనితెచ్చుకున్నట్లేనని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు నష్టం ఏంటంటే, ఆర్థిక భద్రత లేకుండా గడిచిపోయే విలువైన సంవత్సరాలే. ఆర్థిక సేవల రంగంలో అనుభవజ్ఞుడైన 'లాంగ్ టెయిల్ వెంచర్స్' వ్యవస్థాపకుడు పరమ్‌దీప్ సింగ్ ప్రకారం.. ఒక వ్యక్తి 25 ఏళ్ల వయసులో కాకుండా 35 ఏళ్లకు టర్మ్ పాలసీ తీసుకుంటే, కేవలం తక్కువ ప్రీమియం ప్రయోజనాన్ని కోల్పోవడమే కాదు, అంతకన్నా ముఖ్యమైన దాన్ని నష్టపోతాడు. అదేంటంటే.. పదేళ్ల పాటు వారి ఆదాయానికి ఎలాంటి ఆర్థిక రక్షణ లేకుండా పోవడం. ఈ పదేళ్ల పాటు వారిపై ఆధారపడిన కుటుంబం ప్రమాదంలో ఉన్నట్లేనని ఆయన విశ్లేషించారు. 25కి బదులు 35కి తీసుకుంటే ఏమవుతుంది ప్రస్తుత గణాంకాల ప్రకారం.. ఆరోగ్యంగా ఉండి, ధూమపానం చేయని వ్యక్తి కోటి రూపాయల టర్మ్ కవర్ కోసం ప్రయత్నిస్తే, 25 ఏళ్ల వయసులో చెల్లించే ప్రీమియంతో పోలిస్తే 35 ఏళ్ల వయసులో ప్రీమియం సుమారు 40% నుంచి 70% వరకు ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యత్యాసం పాలసీ కాలపరిమితి, దాని నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది. అయితే, కేవలం ప్రీమియం తేడాపైనే దృష్టి పెట్టడం సరికాదని పరమ్‌దీప్ సింగ్ అంటున్నారు. "టర్మ్ ఇన్సూరెన్స్ విషయంలో 25కి, 35కి మధ్య ప్రీమియం తేడా గురించి అందరూ చర్చిస్తారు. కానీ, ఇక్కడ మనం గమనించాల్సిన పెద్ద సంఖ్య '10'. అంటే, పదేళ్ల పాటు మీ ఆదాయానికి, మీ కుటుంబానికి రక్షణ లేకుండా పోతుంది. ఈ విషయాన్నే చాలామంది యువత విస్మరిస్తున్నారు" అని ఆయన వివరించారు. పదేళ్లలో మారే పరిస్థితులు.. అసలు రిస్క్ అక్కడే ర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియంను నిర్ణయించడంలో వయసు కీలక పాత్ర పోషిస్తుంది. కానీ, దానికంటే ముఖ్యమైన మరో అంశం ఆరోగ్యం. 25 నుంచి 35 ఏళ్ల మధ్య కాలంలో ఒక వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో అనేక మార్పులు చోటుచేసుకోవచ్చు. అధిక బరువు, రక్తపోటు, మధుమేహం, ధూమపానం వంటి అలవాట్లు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి పాలసీ జారీ ప్రక్రియను (అండర్‌రైటింగ్) ప్రభావితం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో అధిక ప్రీమియం చెల్లించాల్సి రావచ్చు. మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలుంటే, కంపెనీలు పాలసీని తిరస్కరించే ప్రమాదం కూడా ఉంది. అందుకే, "అవసరమైనప్పుడు కొనుక్కుందాంలే" అని వాయిదా వేయడం అనుకున్నంత సులభం కాదు. యువత ఎందుకు వాయిదా వేస్తుంది ఈ జాప్యం వెనుక ఒక ప్రవర్తనాపరమైన సమస్య ఉంది. 20 ఏళ్ల వయసులో ఉన్నవారు ఇన్సూరెన్స్‌ను పెళ్లి, పిల్లలు, ఇంటి రుణం వంటి జీవితంలోని పెద్ద మైలురాళ్లతో ముడిపెడతారు. ఇవేవీ లేనప్పుడు, ఇన్సూరెన్స్ ప్రాధాన్యతల జాబితాలో అట్టడుగుకు వెళ్లిపోతుంది. కానీ ఈ ఆలోచనా విధానం మారాలని పరమ్‌దీప్ సింగ్ సూచిస్తున్నారు. "ఇన్సూరెన్స్ అనేది జీవితంలోని మైలురాళ్లకు కాదు, మీ భవిష్యత్ ఆదాయానికి రక్షణ కల్పిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై భారత్‌లో విస్తృత స్థాయిలో రక్షణ లోటు కనిపిస్తోంది. దేశంలో జీవిత బీమా విస్తరణ జీడీపీలో 3% కంటే తక్కువగా ఉంది. 'స్విస్ రీ' అంచనాల ప్రకారం.. భారతదేశంలో మరణాల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను తట్టుకునే సామర్థ్యం కేవలం 9.2% మాత్రమే. అంటే.. దాదాపు 44.8 బిలియన్ డాలర్ల రక్షణ లోటు ఉంది. ఈ సంఖ్యలు ఒక వ్యక్తి ఎంత ఇన్సూరెన్స్ తీసుకోవాలో నేరుగా చెప్పకపోయినా, మన కుటుంబాలు ఎంతటి ఆర్థిక ప్రమాదంలో ఉన్నాయో తెలియజేస్తాయి. చివరగా చెప్పేదేమిటంటే.. కేవలం 25 ఏళ్లు వచ్చాయని వెంటనే పాలసీ కొనాల్సిన అవసరం లేదు. కానీ, మీ ఆదాయంపై ఆధారపడే వ్యక్తులు ఉన్నా, లేదా భవిష్యత్తులో ఉంటారని భావించినా, యువకులుగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే తగిన రక్షణను పొందడం తెలివైన నిర్ణయం. "ప్రీమియం అనేది పాలసీకి చెల్లించే వెల మాత్రమే, కానీ రక్షణ పొందడమే అసలు విషయం" అని పరమ్‌దీప్ సింగ్ చెప్పిన మాటలను గుర్తుంచుకోవాలి. వాయిదా వేయడం వల్ల ఈ రోజు కొంత డబ్బు ఆదా కావచ్చు, కానీ మీ అత్యంత విలువైన ఆస్తి అయిన భవిష్యత్ ఆదాయాన్ని పదేళ్ల పాటు ప్రమాదంలో పడేసినట్టే అవుతుంది.

# మారుతి కార్లపై భారీ ఆఫర్లు ఏ మోడల్‌పై ఎంత ప్రయోజనం

**మారుతి అరీనా కార్లపై ఆగస్టు నెలలో భారీ ఆఫర్లు**

**విక్టోరిస్ మోడల్‌పై గరిష్ఠంగా రూ. 1.35 లక్షల వరకు ప్రయోజనం**

**వ్యాగనార్, ఆల్టో కే10లపై రూ. 58,500 వరకు డిస్కౌంట్లు**

**స్విఫ్ట్, సెలెరియో, ఎస్-ప్రెసో మోడళ్లకు కూడా ఆకర్షణీయమైన బెనిఫిట్స్**

**క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ స్కీమ్‌ల రూపంలో ప్రయోజనాలు**



కొత్త కారు కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మారుతి సుజుకి ఆగస్టు నెలలో గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. తన అరీనా లైనప్‌లోని దాదాపు అన్ని కార్లపై భారీ డిస్కౌంట్లు, ప్రయోజనాలను ప్రకటించింది. క్యాష్ డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, స్క్రాపేజ్ ఇన్సెంటివ్‌లు, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ స్కీమ్‌ల రూపంలో ఈ ఆఫర్లను అందిస్తోంది. ఈ నెల డిస్కౌంట్లలో మారుతి విక్టోరిస్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుండగా, స్విఫ్ట్, వ్యాగనార్, ఆల్టో కే10 వంటి ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లపై కూడా ఆకర్షణీయమైన ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ ఆఫర్లు డీలర్‌షిప్, ప్రాంతం, స్టాక్ లభ్యత, వేరియంట్‌ను బట్టి మారవచ్చని కంపెనీ పేర్కొంది. ఏ మోడల్‌పై ఎంత ఆఫర్ మారుతి సుజుకి విక్టోరిస్: ఈ నెలలో అత్యధిక ప్రయోజనాలు విక్టోరిస్ మోడల్‌పైనే ఉన్నాయి. వేరియంట్‌ను బట్టి రూ. 55,000 నుంచి రూ. 1.15 లక్షల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చు. దీనికి అదనంగా లాయల్టీ రివార్డులు, స్క్రాపేజ్, కార్పొరేట్ స్కీమ్‌లను కలుపుకుంటే మొత్తం ప్రయోజనం రూ. 1.35 లక్షల వరకు చేరుకుంటుంది. దీంతో ఈ నెలలో అత్యధిక డిస్కౌంట్ ఉన్న మారుతి అరీనా కారుగా విక్టోరిస్ నిలిచింది. వ్యాగనార్, ఆల్టో కే10: అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగనార్‌పై ఈ నెలలో దాదాపు రూ. 58,500 వరకు ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో రూ. 25,000 క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ సపోర్ట్, స్క్రాపేజ్ బెనిఫిట్స్, రూ. 2,500 కార్పొరేట్ ఆఫర్ ఉన్నాయి. అదేవిధంగా, ఎంట్రీ-లెవల్ ఆల్టో కే10పై కూడా రూ. 25,000 క్యాష్ డిస్కౌంట్, రూ. 15,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో కలిపి మొత్తం రూ. 58,500 వరకు ఆదా చేసుకోవచ్చు. స్విఫ్ట్: బ్రాండ్‌లో అత్యంత పాపులర్ హ్యాచ్‌బ్యాక్‌లలో ఒకటైన స్విఫ్ట్‌పై కూడా మంచి ప్రయోజనాలు ఉన్నాయి. పెట్రోల్ వేరియంట్లపై రూ. 10,000 క్యాష్ డిస్కౌంట్ లభిస్తుంది. ఎక్స్ఛేంజ్, స్క్రాపేజ్, కార్పొరేట్ ఆఫర్లతో కలిపి మొత్తం రూ. 47,500 వరకు బెనిఫిట్స్ పొందవచ్చు. ఎస్-ప్రెసో, సెలెరియో, ఈకో: టాల్-బాయ్ హ్యాచ్‌బ్యాక్ ఎస్-ప్రెసోపై రూ. 10,000 క్యాష్ డిస్కౌంట్‌తో పాటు ఇతర ప్రయోజనాలు కలుపుకొని రూ. 45,000కు పైగా ఆదా చేయవచ్చు. సెలెరియో, ఈకో మోడళ్లపై రూ. 15,000 క్యాష్ డిస్కౌంట్‌తో పాటు ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపేజ్, కార్పొరేట్ స్కీమ్‌లతో కలిపి సుమారు రూ. 42,500 వరకు ప్రయోజనాలు ఉన్నాయి. డిజైర్: సెడాన్ సెగ్మెంట్‌లోని డిజైర్‌పై క్యాష్ డిస్కౌంట్లు పరిమితంగా ఉన్నప్పటికీ, పాత వాహనాన్ని మార్చుకునే వారికి ఎక్స్ఛేంజ్, స్క్రాపేజ్ స్కీమ్‌ల ద్వారా మంచి ప్రయోజనాలు లభిస్తాయి. గమనిక: పైన పేర్కొన్న ఆఫర్లన్నీ సూచనప్రాయమైనవి మాత్రమే. నగరం, డీలర్‌షిప్, స్టాక్ లభ్యత, మోడల్ ఇయర్, వేరియంట్, కస్టమర్ అర్హతను బట్టి ఈ ప్రయోజనాల్లో మార్పులు ఉండవచ్చు. అందువల్ల కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు మీ సమీపంలోని మారుతి సుజుకి అరీనా డీలర్‌షిప్‌ను సంప్రదించి కచ్చితమైన డిస్కౌంట్ వివరాలను నిర్ధారించుకోవడం మంచిది.

# చైనాకు గూగుల్ షాక్ ఇక 'మేడ్ ఇన్ ఇండియా' పిక్సెల్ ఫోన్లు


**2027 నుంచి చైనాలో పిక్సెల్ ఉత్పత్తుల తయారీ నిలిపివేత**

**భారత్, వియత్నాం దేశాలకు ఉత్పత్తిని తరలించనున్న గూగుల్**

**అమెరికా-చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నిర్ణయం**

**ఫాక్స్‌కాన్, డిక్సన్ భాగస్వామ్యంతో భారత్‌లో విస్తరించనున్న ఉత్పత్తి**

**ఈ ఏడాది 1.3 కోట్ల పిక్సెల్ ఫోన్ల అమ్మకాలే లక్ష్యం**



ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్.. చైనాకు భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. 2027 నుంచి చైనాలో తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, వైర్‌లెస్ ఇయర్‌బడ్స్ సహా అన్ని ఉత్పత్తుల తయారీని పూర్తిగా నిలిపివేయాలని యోచిస్తోంది. అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్పత్తిని ప్రధానంగా వియత్నాం, భారత్‌కు తరలించాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ సరఫరాదారులకు గూగుల్ ఇప్పటికే సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రాబోయే హై-ఎండ్ పిక్సెల్ 11 సిరీస్‌ను పూర్తిగా వియత్నాంలో విజయవంతంగా తయారు చేయడం, చైనా నుంచి పూర్తిగా బయటకు వచ్చేయాలన్న గూగుల్ ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఈ నిర్ణయంతో, శాంసంగ్ తర్వాత చైనా నుంచి స్మార్ట్‌ఫోన్ తయారీని పూర్తిగా తరలించిన రెండో ప్రధాన గ్లోబల్ బ్రాండ్‌గా గూగుల్ నిలవనుంది. ఇప్పటికే ఫాక్స్‌కాన్ (తమిళనాడు), డిక్సన్ టెక్నాలజీస్ (ఉత్తరప్రదేశ్) వంటి భాగస్వామ్య సంస్థల ద్వారా భారత్‌లో కొన్ని పిక్సెల్ మోడళ్లను గూగుల్ తయారు చేస్తోంది. భవిష్యత్తులో వియత్నాంతో పాటు భారత్ కూడా ఈ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించనుంది. యాపిల్ మాదిరిగా కాకుండా, చైనా మార్కెట్‌లో గూగుల్ అధికారికంగా పిక్సెల్ ఫోన్లను విక్రయించకపోవడంతో, అక్కడి నుంచి వైదొలగడం సులువు కానుంది. మరోవైపు, పిక్సెల్ ఫోన్ల అమ్మకాలను పెంచుకోవడంపై కూడా గూగుల్ దృష్టి సారించింది. 2025లో 1.2 కోట్ల ఫోన్లను విక్రయించిన గూగుల్, ఈ ఏడాది ఆ సంఖ్యను 1.3 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమ జెమిని ఏఐ ఫీచర్లకు పిక్సెల్ ఫోన్లను ఒక ప్రధాన మార్గంగా మార్చాలని చూస్తోంది. ఈ ప్రణాళికలు అమలైతే, భవిష్యత్తులో వచ్చే పిక్సెల్ 12 సిరీస్ వంటి పరికరాలపై 'మేడ్ ఇన్ ఇండియా' అని ముద్రించి ఉండటం చూడొచ్చు.

# మెటల్ బాడీతో ఏథర్ కొత్త స్కూటర్ ధర రూ.1.25 లక్షలలోపే

ఆగస్టు 29న ఏథర్ కోనార్క్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరణమెటల్ బాడీతో వస్తున్న తొలి ఏథర్ స్కూటర్ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో ఏథర్ ఎనర్జీ కొత్త అడుగు వేస్తోంది. ఇప్పటివరకు ప్రీమియం, టెక్నాలజీ ఆధారిత స్కూటర్లతో గుర్తింపు తెచ్చుకున్న ఈ సంస్థ.. ఇప్పుడు సామాన్య వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటోంది. ఇందులో భాగంగా 'కోనార్క్' పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను తీసుకొస్తోంది. ఆగస్టు 29న అధికారికంగా ఆవిష్కరించనుంది. ఈ స్కూటర్‌లో మెటల్ బాడీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఏథర్ ఉత్పత్తుల్లో మెటల్ ప్యానెళ్లను ఉపయోగిస్తున్న తొలి స్కూటర్ ఇదే. కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ తరుణ్ మెహతా టీజర్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. కోనార్క్‌ను ఏథర్ రిజ్టా, 450 సిరీస్ కంటే దిగువన తీసుకురానుంది. టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్, ఓలా ఎస్1 ఎక్స్ వంటి స్కూటర్లకు ఇది పోటీ ఇవ్వనుందని ఇండస్ట్రీ వర్గాల అంచనా. దీని ధర రూ.1 లక్ష నుంచి రూ.1.25 లక్షల మధ్య ఉండొచ్చని తెలుస్తోంది. అయితే అధికారిక ధరలను ఆగస్టు 29న ప్రకటించనున్నారు. ఏథర్ కొత్తగా అభివృద్ధి చేసిన 'ఈఎల్ ప్లాట్‌ఫామ్'పై తయారవుతున్న తొలి ఉత్పత్తి కోనార్క్. అందుబాటు ధర, సౌకర్యం, తక్కువ నిర్వహణ వ్యయం, రోజువారీ వినియోగాని కి అనువుగా దీన్ని రూపొందించినట్లు కంపెనీ చెబుతోంది. డిజైన్ విషయానికి వస్తే.. ముందు భాగంలో హ్యాండిల్‌బార్ దగ్గ ర హెడ్‌ల్యాంప్, వెడల్పైన ఎల్ఈడీ డీఆర్ఎల్ ఉన్నాయి. 14 అంగుళా ల ముందు చక్రం, 12 అంగుళాల వెనుక చక్రం ఉంటాయి. పొడవైన సింగిల్ సీట్, విశాలమైన ఫ్లోర్‌బోర్డ్, నిటారుగా కూర్చు నే రైడింగ్ పొజిషన్ ఉంటాయి. బ్యాటరీ సామర్థ్యం, పనితీరు, ఫీచ ర్లు, పూర్తి స్పెసిఫికేషన్లు, డెలివరీ వివరాలను ఆగస్టు 29న వెల్లడించే అవకాశం ఉంది.





# మహిళలకు స్ఫూర్తినిస్తుంది

'అమీర్‌లోగ్' చిత్రంలో తాను పోషించిన పాత్ర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని చెప్పింది కథానాయిక వేదా జలంధర్. హైదరాబాద్ బస్తీ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ నెల 21న రానా 'స్పిరిట్' మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం చిత్ర కథానాయిక వేదా జలంధర్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పక్కింటి అమ్మాయి తరహా పాత్రలో కనిపిస్తానని, ముక్కుసూటిగా మాట్లాడటం తన నైజమని చెప్పింది. 'ఈ సినిమా రిలీజైన తర్వాత ప్రతీ ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుతారు. హైదరాబాద్ నేటివిటీని ప్రతిబింబించే అద్భుతమైన కథ ఇది. ప్రతీ పాత్రతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆరేళ్లయింది. 'అమీర్‌లోగ్' తప్పకుండా నా కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందనే నమ్మకం ఉంది' అని వేదా జలంధర్ తెలిపింది

# మోడ్రన్ మిస్సమ్మ కథ



హర్ష నర్రా, తన్మయి, ఖుషి, సిజు ఏఆర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మోడ్రన్ మిస్సమ్మ'. సాయిబాబా దర్శకుడు. లాస్య అండ్ మిథున క్రియేషన్స్ తెరకెక్కిస్తున్నాయి. బుధవారం ఈ సినిమాలోని 'బెటర్ బీ ఏ మిస్సమ్మ' అనే తొలిపాటను విడుదల చేశారు. గోపీ సుందర్ స్వరపరచిన ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. 'కథపై నమ్మకంతో ఈ సినిమాకు 'మోడ్రన్ మిస్సమ్మ' అనే టైటిల్ పెట్టాం. పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగే చిత్రమిది. వినోదానికి పెద్దపీట వేశాం' అని దర్శకుడు తెలిపారు. నేటి ట్రెండ్‌కు తగిన సినిమా ఇదని నిర్మాత చిరంజీవి పమిడి పేర్కొన్నారు.కొ




# అక్కినేని త్రయం అదరగొట్టే లుక్స్..

## 'వెరైటీ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై నాగ్, చైతూ, అఖిల్!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం (అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్) తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. అతి త్వరలో రాబోయే ఈ ప్రత్యేక సంచిక కోసం అక్కినేని హీరోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో వారు సినిమా రంగంలో తమ కుటుంబం సాధించిన అరుదైన విజయాలు, తొమ్మిది దశాబ్దాల సినీ ప్రయాణం, నాటి అనుభవాలు మరియు నేటి తరానికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. అత్యంత ఆకర్షణీయమైన దుస్తుల్లో, స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఉన్న ఈ అక్కినేని హీరోల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వెంకటేశ్-కల్యాణ్‌రామ్ మూవీకి క్రేజీ టైటిల్.. 'జనవరి 12 విడుదల'

అనిల్ రావిపూడి ప్రమోషన్స్ అంటే మామూలుగా ఉండవు..తన సినిమాల ప్రచారంలోనూ కొత్తదనం చూపించే ఆయన.. తాజాగా మరోసారి తనదైన స్టైల్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న సినిమాకు టైటిల్ ప్రకటించే విషయంలోనూ ఓ ఫన్నీ ఐడియాను తీసుకొచ్చారు. టైటిల్‌తో పాటు సినిమా విడుదల తేదీని కూడా ఒకేసారి రివీల్ చేసి ఆసక్తి పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ హీరోలుగా ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ బావా బామ్మర్ది పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించింది. 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాదు.. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే క్యాప్షన్‌ను కూడా జత చేసింది. టైటిల్ వినగానే ఇది సినిమా విడుదల తేదీ అనుకుంటే.. అదే సినిమా పేరుగా ఉండటం విశేషం. టైటిల్ ప్రకటన కోసం రూపొందించిన వీడియోలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి.. అనిల్ రావిపూడిని సినిమా పేరేంటని అడుగుతారు. అందుకు ఆయన పదే పదే 'జనవరి 12 విడుదల' అని చెబుతుంటారు. తొలుత అది రిలీజ్ డేట్ అని భావించిన హీరోలు.. చివర్లో అదే సినిమా టైటిల్ అని తెలుసుకుని సరదాగా స్పందిస్తారు. టైటిల్ రివీల్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ప్రత్యేకంగా నివాళి అర్పించారు. ఈవీవీ తెరకెక్కించిన 'అప్పుల అప్పారావు'లోని కామెడీ సీక్వెన్స్‌ను గుర్తు చేసేలా వీడియోను రూపొందించారు. ఇలా తన కామెడీ మార్క్‌తో పాటు పాత తరం హాస్యాన్ని కలిపి టైటిల్ అనౌన్స్‌మెంట్‌ను కూడా ఓ ఎంటర్‌టైనింగ్ వీడియోగా మార్చారు.




PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314